LONGEST LIVING NEWSPAPER IN TELUGU JOURNALISM Visit Internet Edition @ www.zaminryot.com "e-mail : editor@zaminryot.com"

జమీన్‌రైతు

D.R. UTTHAMA DAYS INN

డి.ఆర్. ఉత్తమలో
విందుల పసందు

- ప్రతి సోమ, గురు, శనివారాల్లో వివిధ రకాల శాకాహార రుచుల సమ్మేళనంతో బఫే డిన్నర్ - 7.30 నుంచి 10.30 గంటల వరకు కేవలం 99 రూపాయలకే.
- ప్రతిరోజూ వెజ్, నాన్‌వెజ్ ఐటమ్స్‌తో బఫే డిన్నర్ మరియు లంచ్.
- రాత్రి 11.30 గంటల తర్వాత మిడ్‌నైట్ బిర్యానీ, సాఫ్ట్‌డ్రింక్స్ మరియు ఐస్‌క్రీమ్‌తో - కేవలం 85 రూపాయలకే.

టేబుల్‌ను ముందుగానే రిజర్వ్ చేసుకోండి.

Phones : 317777 - 10 Lines

స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు సంపుటి : 72 సంచిక : 7 16.2.2001 శుక్రవారం 12 పేజీలు విడిప్రతి : రూ.2.00లు జీవప్రదాత : నెల్లూరు శ్రీరామమూర్తి

పక్షుల పేరుతో జాతర-రైతు సమస్యకు పాతర

కలెక్టర్ గారూ! మీరు 'నీరో' చక్రవర్తికి బంధువా?

రోమ్ నగరం తగలబడిపోతుంటే ఫిడేలు వాయించుకొంటూ వినోదించిన నీరో చక్రవర్తికి, మన కలెక్టర్ ప్రవీణ్ కుమార్ గారికి ఏదో బీరకాయ పీచు చుట్టరికం వున్నట్లుందని సందేహం. ఆయనంత క్రూర మనస్తత్వం లేక పోయినా, ఆ తరహా మానసిక వైకల్యం మాత్రం ఈయనలో వున్నదన్నది నిస్సందేహంగా చెప్పదగిన నిజం. ఈ వారంలో కలెక్టర్ గారు జరిపించిన 'ఫ్లెమింగో ఫెస్టివల్' కంటే వేరే దృష్టాంత మేదీ అవసరం లేదు ఇది నిజం అని నొక్కి వొక్కాణించడానికి.

పులికాట్ సరస్సులో శీతాకాలం విడిదికి వచ్చే అరుదైన పక్షులు ఫ్లెమింగోలు. కొన్ని వేల మైళ్ల దూరం నుంచి ఎగురుకొంటు వస్తాయవి. నావిగేటర్ సౌకర్యం వున్న విమానాల పైలట్లయినా ఫక్కిక్కసారి దారి తప్పి పోతుంటారు కాని, ఈ పక్షులు మాత్రం గీత గీచినట్లు నేరుగా పులికాట్ సరస్సు చెట్లపైకి వచ్చి వాలుతాయి; అదే క్రమంలో తిరిగి తమ స్వదేశాలకు వెళ్లి పోతాయి. ఈ పక్షులను చూడడం నిజంగా ఒక అద్భుత దృశ్యం. వాటి రూపం, సౌకుమార్యం, గాలిలో చేసే విన్యాసాలు, తమ పిల్లలకు ఆహారం తినిపించడంలో అవి ప్రదర్శించే మాతృభావన, ఆర్ద్రత... ఇవన్ని అనుభవించి పలవరించవల్సినవే తప్ప, మాటలతో చెప్పేవి కావు.

ఆ విహంగానాలను జిల్లా ప్రజల చేత వీక్షింప చేయడం - ఫ్లెమింగో ఫెస్టివల్ కార్యక్రమం. ఉద్దేశ్యం మంచిదే. ఏ గంధర్వులో లేక కిన్నెరులో నెల్లూరు మీద ప్రత్యేక అభిమానంతో ఏటా పంపే దేవదూతల వంటి ఈ మూగ జీవాల వైశిష్ట్యం ప్రతి నెల్లూరీయుడికి బోధపడేట్లు ఒక కార్యక్రమం నిర్వహించడంలో తప్పు లేదు. కాని దేనికైనా సమయం సందర్భం వుండాలి. నెల్లూరు జిల్లా ప్రజానీకం ఇప్పుడు తీవ్రమైన కరవు కోరలలో చిక్కుకుని విలవిల లాడుతున్నారు. కొన్ని వందల గ్రామాలలో మంచి నీళ్లు లేవు. పశువులు కూడా దాహంతో అల్లాడి పోతున్నాయి. పంటల సంగతి చెప్పనవసరం లేదు. ఇంకొక ప్రక్క పండించిన వడ్లు అమ్ముకోవడానికి దేవ కన్నడక రైతులు అల్లాడుతున్నారు. జిల్లాలో దాదాపు 6లక్షల 50వేల టన్నుల వడ్లు రైతుల దగ్గర నిల్చిపోయి వున్నాయని అంచనా. మనకు తెల్సిన చరిత్రలో ఇంతటి అధ్వాన్న పరిస్థితి ఎప్పుడు లేదు. రైస్ మిల్లర్లు రైతుల కంట కన్నడడం మానేశారు. ఎఫ్‌సిఐ అధికారులు వున్న ధాన్యం నిల్వ చేసుకోవడానికే చోటు లేక కొత్త ధాన్యం కొనడం మా పల్ల కాదని తేల్చి చెప్పేశారు. రాష్ట్ర ప్రభుత్వం చెప్పిన కొనుగోలు కేంద్రాలు జిల్లాలో ఎక్కడా పనిచేయడం లేదు. ఆశ చావక ఏ రైతైనా తన కల్లాంలోని వడ్లు కొనుగోలు కేంద్రాలకు తరలిస్తే - కొనలేము అని చెప్పకుండా నాణ్యత బాగాలేదని, విరుగుడు వుందని, పచ్చగింజ కన్పిస్తున్నదని, తేమ ఆరలేదని అడ్డగోలు కుంటి సాకులు చెప్పి వెనక్కు పంపేస్తున్నారు. ఈ సమస్యకు పరిష్కారం తెలియక రైతులు అలో లక్ష్మణా అని గుండెలు బాదుకుంటున్నారు. వారి గోడు ప్రభుత్వానికి వినిపింప చేయడానికి ప్రతిపక్షాల వారు ఆందోళనలు చేస్తున్నారు.

ఈ పరిస్థితిలో ప్రభుత్వ ప్రతినిధిగా ప్రజలకు అందుబాటులో వుండి వూరడించవల్సిన కలెక్టర్ గారు ఫ్లెమింగో ఫెస్టివల్ అంటు వారం రోజులపాటు అదృశ్యం కావడం న్యాయమా? అదీ పోనీండి - ఈ ఉత్సవం పేరుతో ఆయన చేసిన హడావుడి చాలా ఎబ్బెట్టుగా వుండింది. సారాయి కాంట్రాక్టర్ల దగ్గర నుంచి రాజకీయ వాదులవరకు, ఎమ్మార్వో వంటి అధికారుల నుంచి మునిసిపల్ శానిటరీ వుద్యోగుల వరకు అందరిని పులికాట్ లేక్‌లో మోహరించారాయన. వారి నుంచి వేలాది రూపాయల విరాళాలు దండించారు. పత్రికలలో ఇచ్చిన ప్రకటనల ఖర్చే కొన్ని లక్షలలో

కొరవ 7వ పేజీలో

మరో ఔరంగజేబు-చంద్రబాబు

చరిత్రలో `జుట్టు'కు పన్ను వేసిన ఘనత ఔరంగజేబు దక్కించుకోగా `రాష్ట్రంలో వినియోగదారుల ఛార్జీల' పేరుతో ఫీల్దేగాలికి కూడా పన్ను విధించడానికి చంద్రబాబు సంకల్పించారు. బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఈ నెల 14వ తేదిన గవర్నర్ సి.రంగరాజన్ చేసిన ఉపన్యాసం ఈ విషయాన్ని ధృవీకరిస్తోంది. "రాష్ట్రంలో వినియోగదారుల ఛార్జీలను విధించాల్సిన పరిస్థితి వుంటుందని" గవర్నర్ తన ప్రసంగంలో నొక్కి చదివారు. దీని బట్టి కొత్తగా పన్నులు విధించి రాష్ట్ర ప్రజల దృష్టిలో `పలచన' అయ్యేకంటే వినియోగదారుల ఛార్జీలనే కొత్త పేరుతో దొడ్డిదోవన జనం నెత్తిన భారం మోపటానికి బాబు సమాయత్తమవుతున్నాడని స్పష్టమవుతోంది.

వినియోగదారులం లే...!!

ప్రభుత్వాలు కొత్తగా పన్నులు విధించటానికి బదులు `సర్‌ఛార్జీల'

వినియోగ పన్నుతో జనం జేబుకు చిల్లు

పేరుతో జనం జేబులు ఖాళీ చేయడం మనకు తెలుసు: కాగా ఇప్పుడు `వినియోగదారుల ఛార్జీల' పేరుతో జనం జేబులు కొట్టడానికి చంద్రబాబు కొత్త ఎత్తుగడ వేశారు. ఇంతకు వినియోగదారులంటే ఎవరు? సాక్షాత్తు ప్రజలే కదా! ప్రభుత్వ పరంగా (స్థానిక సంస్థలను కూడా కలుపుకొని) లభించే సేవలను వినియోగించుకుంటున్న జనమంతా వినియోగదారుల కేటగిరిలో వస్తారు. ఉదాహరణకు మనం ఇంట్లోంచి కాలు తీసి రోడ్డు మీద పెడితే `రహదారి వినియోగ ఛార్జీ చెల్లించాలి. అలాగే ఇల్లు కట్టుకుంటే... భూమి వినియోగ ఛార్జీ, ఇంట్లో కరెంటు మీటనొక్కితే `కరెంటు వినియోగఛార్జీ, అలాగే టి.వి. ఆన్‌చేసినా, టెలిఫోన్‌లో హలో అన్నా... చివరకు గుక్కెడు నీళ్లు తాగినా కూడా.. నీటి వినియోగ ఛార్జీ చెల్లించాల్సిందే. కారులోనో, స్కూటరుపైనో ప్రయాణిస్తే వాహన వినియోగఛార్జీ ఎలాగూ తప్పదు.

కొరవ 7వ పేజీలో

చచ్చుదద్దమ్మలకా సి.డబ్ల్యు.సి. పదవుల పందారం?

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీలో ఆంధ్ర నేతలకు అవకాశం కల్పించిన తీరు చూస్తే - కుక్క తోక వంకరైనా చక్క బడుతుందికాని, కాంగ్రెస్ అధిష్టానం బుద్ధి మాత్రం మారే అవకాశం లేదని అర్థమౌతుంది. రాష్ట్రంలో పార్టీ బ్రతుకు, కార్యకర్తల మనుగడ, ప్రభుత్వ పార్టీతో పోరాటం వంటివేవీ తమకు సంబంధించిన వ్యవహారాలు కావని మరొకసారి స్పష్టం చేశారు అగ్రనాయకులు. తమ తాబేదార్లు, తమ మోచేతి క్రింద నీళ్లు త్రాగే వారు చల్లగా వుంటే చూడడంలో తమకు కల్గే ఆనందం ముందు - పార్టీ పరువు పోతే కల్గే నష్టం పెద్ద లెక్క లోనిది కాదని కుండ బ్రద్దలు కొట్టినట్లు చెప్పారు కూడా.

వర్కింగ్ కమిటీలోకి రాష్ట్రం నుంచి ఎంపికైన ఏకైక సభ్యురాలు - సరోజిని పుల్లారెడ్డి. ఎప్పుడో, 1978 నాటి ప్రభుత్వంలో డాక్టర్ మర్రిచెన్నారెడ్డి గారికి ఇష్ట సఖిగా తెరపైకి వచ్చిన మహిళ ఆమె. ఆమె రాజకీయ ప్రాభవం చెన్నారెడ్డితోనే అంతరించి పోయింది. అప్పుడప్పుడు పత్రికా ప్రకటనలలో మాత్రం కన్పిస్తుండేది. ఇటీవల ప్రత్యేక తెలంగాణా నినాదం విన్పిస్తున్నది. ఆమెను తెచ్చి సిడబ్ల్యుసి సభ్యత్వంతో సత్కరించారు సోనియాగాంధీ. కేంద్ర విధాన నిర్ణాయక సంస్థలో మహిళలకు స్థానం కల్పించాలన్న సోనియాగాంధీ వుద్దేశ్యం మంచిదే - కాని అందుకు ఇదా మార్గం? ఎప్పుడూ జనంలోకి రాని, కార్యకర్తలకు అందుబాటులో వుండని, ఎటువంటి పార్టీ కార్యక్రమాలు చేపట్టని సరోజిని పుల్లారెడ్డి చాలా నయం - కనీసం పత్రికలలో అయినా పేరు కన్పడుతుంది; కాని అసలు మనిషి

తీరు మారని కాంగ్రెస్

రూపం కన్పడని, మాట విన్పడని చింతా మోహన్ కూడా సిడబ్ల్యుసి ఆహ్వానితుడుగా స్థానం పొందారు. ఇది మరీ దౌర్భాగ్యం. కాంగ్రెస్ సభ్యత్వం తీసుకోమని సాక్షాత్తు పిసిసి అధ్యక్షుడు కోరినా, వూరులో వుండి కూడా ముఖం దాటేసినవాడు చింతామోహన్. ఆయన నియోజక వర్గం తిరుపతి. కాని తిరుపతిలోని కాంగ్రెస్ కార్యకర్తలు కూడా ఆయన్ను చూడాలంటే ఎన్నికల వరకు ఎదురు చూడవల్సిందే. గెల్చినా, ఓడినా ఆయన కార్యస్థానం ఢిల్లీ నగరం మాత్రమే. పొరపాటున కూడా ఒక్క కాంగ్రెస్ కార్యక్రమంలో పాల్గొనక పోవడం చింతామోహన్ పదవీ వున్నతికి అర్హతగా పరిగణించారు కేంద్ర నేతలు. ఇంత కంటే పరువు తక్కువ పని వేరొకటి వుండదు. ఆయన్ను ఇంత పెద్ద పీఠంపై కూర్చోబెట్టాలని ఢిల్లీ పెద్దలకు కోరిక వుంటే - పార్టీ నగుబాటుపాలు కాకుండడం కోసమైనా ఆయన చేత తిరుపతిలో సభ్యత్వం స్వీకరింప చేసి వుండవల్సింది.

శివుడి చుట్టు తిరిగితే భూప్రదక్షిణ చేసిన పుణ్యం వచ్చినట్లు - ఢిల్లీలో జార్జి పాదసేవ చేస్తే చాలనుకునే ప్రాక్టికల్ పొలిటిషియన్ చింతా మోహన్. సోనియా ఇంటిలో జార్జి, బయట కాన్షీరాం వున్నంత వరకు ఆయనకు పార్టీ అక్కరలేదు, ప్రజలు అవసరం లేదు.

పాపం పెద్దాయనను సైతం పిర్ర గిల్లి జోల పాడింది సోనియా గాంధీ. పదేళ్లకు పై నుంచి సిడబ్ల్యుసి సభ్యుడుగా, కేంద్ర క్రమశిక్షణా సంఘం అధ్యక్షునిగా వుండిన కోట్ల విజయభాస్కరరెడ్డిని ఆ పదవి నుంచి తొలగించి, కంటి నీటి తుడుపు కోసం ఎన్నికల సంఘంలో స్థానం కల్పించారు. పెద్దాయన అలిగితే కష్టం అని భయపడి కాబోలు, ఆయనకు వ్యక్తిగతంగా ఒక బాబు వ్రాశారామె -

కొరవ 7వ పేజీలో

మంచి హేచరీ ఎంచుకోకుంటే కొంప మునుగుతుంది

మంచినీళ్ల రొయ్యల రైతులు అన్నివిధాలా మోసపోతున్నారు

నెల్లూరు జిల్లాలో రొయ్యల పెంపకం ప్రారంభమైన ముహూర్తంలో ఏదో మహత్తు వున్నట్లుంది. ఎన్ని ఎదురు దెబ్బలు తగిలినా, ఎన్నెన్ని ఆటు పోట్లు ఎదురైనా ఫోనిక్స్ పక్షి వలే పునరుద్దానం చెందడమే కాదు, కొత్త జీవం సంతరించు కుంటున్నది. ఇటు మంచినీళ్ల రొయ్యలు, ఆటు ఉప్పు నీళ్ల రొయ్యల పెంపకాలు రెండింటిలోను ఏటి కేడాది విస్తీర్ణం పెరుగుతున్నదే తప్ప తగ్గడం లేదు. మంచినీళ్ల రొయ్యలది మరీ వేలం వెర్రి. నెల్లూరు, కోవూరు డెల్టా ప్రాంతాలలో వరి సేద్యం దాదాపుగా అదృశ్యమై పోతున్నదనడంలో అతిశయోక్తి లేదు. ఒక్క వరి మాత్రమే కాదు, చెరకు, అరటి, కూరగాయల వంటి సేద్యాలు సైతం మాయమై పోతున్నాయి. ఎటు చూసినా గుంటలే; ఎకరా రెండు లక్షల విలువ చేసే భూములను కూడా బుల్‌డోజర్లు త్రవ్వి పారేస్తున్నాయి. సాంప్రదాయక వ్యవసాయంపై రైతులలో విశ్వాసం పూర్తిగా నశించి పోయినట్లే భావించాలి. ఈ మార్పు రైతాంగాన్ని ఎక్కడికి నడిపిస్తున్నదో మరి నాలుగైదు సంవత్సరాలు గడిస్తే కాని అర్థం కాదు.

మంచినీళ్ల రొయ్యల పెంపకంలో నిజంగా అంత లాభాలు వున్నాయా? దీన్ని చేపట్టడానికి రైతులలో సరైన అనుభవం, అవగాహన వున్నాయా? దీన్ని కొనసాగించడానికి తగిన వసతులు అన్నీ చేట్లా లభ్యమౌతున్నాయా? ఏదైనా సమస్య వస్తే పరిష్కరించుకోను రైతులకు నిజాయితీగా సలహా చెప్పేవారు వున్నారా? ఇవన్నీ శేష ప్రశ్నలే. రైతుల దగ్గర ఈ ప్రశ్నలు ప్రస్తావిస్తే విన్పించు కునే పరిస్థితి లేదు. ఒక రకమైన మైకంలో వున్నారు రైతులందరు. రొయ్యల పెంపకంలో కన్పడుతున్నా, ఒక రకంగా చెప్పాలంటే "విన్పడుతున్న లాభాలను వదులుకోవడానికి ఎవరు సిద్ధంగా లేరు. ఇటువంటి ప్రశ్నలతో, సందేహాలతో సంకోచిస్తే ఇరుగు పొరుగువారి ముందు తాము చులకనై పోతామన్న అభిప్రాయం ఏర్పడి వుంది. వెనకపడితే ఎప్పటికి వెనకపడే వుంటామని భావిస్తున్నారు రైతులు. అందువల్లే జీవితంలో ఎప్పుడు బ్రతికి వున్నా రొయ్య పిల్లను చూడని వారు సైతం తమ మాగాణి పొలాలను రాత్రికి రాత్రి చెరువులుగా మార్చి పారేస్తున్నారు. ఎంత వడ్డీకైనా అప్పు తెచ్చి లక్షల పెట్టుబడి పెడుతున్నారు.

రైతులలోని ఈ ఉత్సాహం వ్యాపారుల పాలిట వరంగా మారి పోయింది. ఎవరికి తోచినంత వారు, ఎవరికి అలివైన రీతిలో వారు రైతులను దోచుకుంటున్నారు; పీల్చి పిప్పి చేస్తున్నారు. రైతు అమాయకత్వం, అనుభవ రాహిత్యం, ఆలస్యమైతే కొంపలు మునిగిపోతాయన్న ఆత్రుత వ్యాపారులకు దోపిడీ అవకాశాలుగా వుపకరిస్తున్నాయి. ఇందులో మొదటగా చెప్పుకోదగింది - హేచరీల అక్రమాలు.



జిల్లా ఆడిటర్స్ అసోసియేషన్ తరపున గుజరాత్ భూకంప బాధితులకు లక్షా 26 వేల రూపాయల చెక్కును కలెక్టర్‌కు బహుకరిస్తున్న ఆడిటర్లు ఆర్వీఎస్ నాయుడు, టి. శ్రీనివాసులు, సుందరరాజారావు, శంకరనారాయణ, తదితరులు.

రొయ్యల పెంపకం సఫలీకృతం కావడానికి అత్యంత కీలకమైన వస్తువు - విత్తనం. రొయ్య పిల్లల ఎంపికలో చిన్న పొరపాటు జరిగినా చివరి వరకు దాని ప్రభావం కన్పిస్తూనే వుంటుంది. అయితే ఈ ఎంపిక రైతు చేతిలో వుండడం లేదు. హేచరీల దయా దాక్షిణ్యాల మీద ఆధారపడవల్సి వస్తున్నది. వారు ఏది ఇస్తే దాన్ని తీసుక వెళ్లడం తప్ప రైతుకు వేరొక మార్గాంతరం వుండడం లేదు. చెరువులు పెరిగినంతగా హేచరీలు పెరగక పోవడం దీనికొక కారణమైతే, రొయ్య పిల్లల గురించి రైతులలో సరైన అవగాహన లేక పోవడం మరొక కారణం.

హేచరీల సంఖ్య పెరగక పోవడమే కాదు; ఉత్పత్తి ప్రక్రియలో కూడా ఒక నిర్దిష్టమైన, శాస్త్రీయమైన విధానాలు పాటించడం లేదు యాజమాన్యాలు. మంచి నీళ్ల రొయ్య పిల్లల ఉత్పత్తి చాలా క్లిష్టమైన పని. టైగర్ రొయ్యల కంటే కష్టతరమైనది. హేచరీల నిర్వహణానుభవం, శాస్త్రీయ పరిజ్ఞానం కల్గిన టెక్నికల్ కొరత తీవ్రంగా వుంది. లక్షలు ఖర్చుపెట్టి కట్టిన హేచరీలను పూరికే వుంచలేక ఎవరు దొరికితే వారిని తెచ్చి పగ్గాలు బాధ్యత అప్పచెప్తున్నారు. ట్రైల్ అండ్ ఎర్రర్ పద్ధతిలో నడుస్తున్న హేచరీలే ఎక్కువ అనడం నిజం. తమ హేచరీలలో ఎప్పుడు పిల్లలు వుత్పత్తి అవుతాయో, ఎప్పుడు రైతులకు డెలివరీ ఇవ్వగల్గుతుంటామో తెలియని వారు చాలా మంది వున్నారు. దానితో వారిపై ఒత్తిడి పెరిగిపోతున్నది. నాణ్యత పాటించడం అలవి కావడం లేదు. ఫలితం నాసిరకం పిల్లలు రైతులకు అంట గట్టడం.

రైతుల అమాయకత్వం, అనుభవ రాహిత్యం, అర్థంలేని ఆత్రుత హేచరీల దోపిడీకి దారితీస్తున్నాయి

మంచి నీళ్ల రొయ్య పిల్లల ఉత్పత్తిలో 11 దశలు వుంటాయి. వీటన్నిటిని క్రమంగా దాటితేనే పిఎల్ దశ వచ్చేది. మధ్యలో ఏ చిన్న తప్పు జరిగినా మొత్తం గోవిందా. ఏ నష్టం, తప్పించుకోవడానికి కొంత మంది హేచరీ యాజమాన్యాలు పిఎల్ దశకు రాకుండే రైతులను పిల్చి పాగ్ చేసి ఇచ్చేస్తున్నారు. రొయ్య పిల్ల ఎట్లా వుండాలో తెలియని రైతులు, ఇచ్చింది చాలని సంతోషపడి వెళ్లిపోతున్నారు. కాని ఇంటెన్సివ్ కేరీయూనిట్ వంటి వసతులు కల్గిన వాతావరణంలో పెరగవల్సిన దశలో చెరువులో వదిలితే ఏమి జరుగుతుంది? చచ్చి పూరుకుంటాయి. ఆ సంగతి రైతుకు అర్థమయ్యేటప్పటికి నెల రోజులు గడించి పోతాయి.

ఉత్పత్తి ఖర్చు పొదుపు చేయడం కోసం కొందరు హేచరీ యాజమాన్యాలు కక్కుర్తి పనులకు పాలు పడుతున్నారు. పిల్లలకు ఆర్టెమియా వంటి సహజ సిద్ధ ఆహారం ఇస్తే అవి ఆరోగ్యంగా పెరుగుతున్నాయి. కాని ఇటీవలి కాలంలో ఆర్టెమియా ధర విపరీతంగా పెరిగి

తరువ 12వ పేజీలో

అమెరికాకు చెప్పుదెబ్బ - క్యూబా!

వి. అనంతరామయ్య
అడ్వొకేటు మరియు ఉపాధ్యక్షుడు
ఎ.పి. శాంతి సంఘీభావ సంఘం

సామ్యవాద పుష్పాలు విరబూస్తున్న ప్రజావనంలో నా విహారం

అమెరికా ప్రక్కనే వుంటు, అమెరికా ఒత్తిడికి ఎంత మాత్రం లొంగకుండా, అమెరికా ప్రకటించిన ప్రచ్ఛన్న యుద్ధాన్ని సాహసోపేతంగా ఎదిరించి నిల్చిన సామ్యవాద దేశం - క్యూబా. అమెరికన్ సామ్రాజ్యవాదానికి, క్యూబన్ల సామ్యవాదానికి కొన్ని దశాబ్దాలుగా సమరం జరుగుతున్నది. ఎంతో శక్తివంతం అని ప్రపంచం యావత్తు భావించే అమెరికా దేశాన్ని తమ ఆత్మ బలంతో చిత్తు చేస్తున్నారు క్యూబన్ ప్రజలు. అమెరికన్లు తమను ఆర్థిక చక్ర బంధంలో ఇరికించినా ఎంత మాత్రం లెక్క చేయకుండా, ఏ కొంచెం కూడా లొంగకుండా - సోషలిస్టు మార్గంలో, విప్లవ పథంలో ప్రగతి సాధిస్తున్నది క్యూబా.

సోషలిజం సిద్ధాంతం పట్ల ఆసక్తి, ఆపేక్ష కల్గిన వారికెవరికైనా క్యూబా పేరు చెప్పినా, దాని అధ్యక్షుడు కాస్ట్రో ప్రస్తావన వచ్చినా భావోద్వేగం కల్గడం సహజం. ఇక ఆ దేశానికి వెళ్లే అవకాశం కల్గితే, ఆ దేశాధిపతి కాస్ట్రోను నేరుగా చూసే భాగ్యం దొరుకుతుందని చెప్తే నా వంటి వాడి మనసు ఆనందంతో ఎంతగా వుప్పొంగుతుందో ప్రత్యేకంగా చెప్పాలా?

అటువంటి అరుదైన అవకాశం నాకు లభిస్తుందని నేను ఎప్పుడు కలగనలేదు; కాని అది నేరుగా వచ్చి, నా తలుపు తట్టి, క్యూబాకు పిలుపు అందించడంతో నన్ను నేనే నమ్మలేక పోయాను. కమ్యూనిస్టు మిత్రుడు సుబ్బరాజు గారి నుంచి ఆహ్వాన లేఖ అందగానే, నా వృద్ధాప్యం, అనారోగ్యం వంటివేవి నాకు గుర్తుకు రాలేదు. డబ్బు ఖర్చు లెక్క చేయాలన్పించలేదు. జాబు అందిన మరుక్షణమే, తిరుగు తపాల్లో నా సమ్మతి తెలిపి, క్యూబా ప్రయాణానికి సన్నాహాలు ప్రారంభించాను.

మొదట రష్యా విమానంలో మాస్కో మీదుగా క్యూబా రాజధాని హవానా వెళ్లాలని తలపెట్టాను; అయితే రష్యా విమాన సంస్థ చివరి నిమిషంలో మాట తప్పింది. హవానాకు ప్రయాణానికి అంతరాయం కల్గింది. అప్పటికే ఢిల్లీ చేరిన నేను కొంత నిరాశకు లోనైన మాట నిజం. కాని, కామ్రేడ్ వల్లభసేన్ గుప్తా సలహా, సహకారాలతో నవంబర్ 7తేది అర్ధరాత్రి, ఢిల్లీ నుంచి బ్రిటిష్ ఎయిర్‌వేస్ విమానం ఎక్కాను. ఈ విమానం మార్పు వల్ల అదనంగా 15వేల రూపాయలు ఖర్చు అయినా నాకు బాధ కల్గలేదు. క్యూబా దేశం చూసే భాగ్యం ముందు ఈ కొంచెం డబ్బు ఎంత పాటిది?

నా కష్టాలు ఇక్కడితో తీరలేదు. లండన్ నుంచి వెంటనే హవానాకు విమానం లేదు. ఆ మహానగరంలో ఒక రోజు అదనంగా వుండాల్సి వచ్చింది. అయితే అక్కడ నా మనుమడు వుండడంతో స్వామి కార్యం స్వకార్యం కల్సి వచ్చాయి.

హవానాలో నా బస కమ్యూనిస్ట్ ఇంటర్నేషనల్ సెంటర్లో ఏర్పాటై వుండింది. భారతదేశం నుంచి వచ్చిన ఇతర సిపిఐ, సిపిఎం ప్రతినిధులకు కూడా అక్కడే వసతి. ప్రధాన నగరానికి 30మైళ్ల దూరంలో, ఒక అడవిలో కట్టి వున్నారు దీన్ని. వుండడానికి వసతితో పాటు, అంగళ్లు, సమావేశ మందిరాలు కూడా వున్నాయి ఇక్కడ. అయితే ఇక్కడ నుంచి నగరంలోకి వెళ్లాలంటే కేవలం క్యూబా కమ్యూనిస్టు పార్టీ పంపే బస్సులు మాత్రమే మార్గం. ఇతర రవాణా వసతి మరేదీ లేదు. ఇక్కడ ఏ వస్తువు కొనాలన్నా డాలర్లలో చెల్లించాలి. అన్నిటి ఖరీదు చాలా ఎక్కువ. అమెరికా ఆర్థిక ఆంక్షలలో వున్న

తరువ 12వ పేజీలో


మీ అభిమాన అమరావతి A/cలో ప్రతిరోజూ విందుల పసందు

♦ మీకు నచ్చే, మీరు మెచ్చే పసందైన వంటకాలు ♦ వెజ్ & నాన్‌వెజ్ భోజనం
♦ చికెన్, మటన్ వెరైటీలతో మీ అభిమాన అమరావతి అందిస్తుంది నోరూరించే వంటకాలు.
♦ ఫ్యామిలికి ప్రత్యేక వసతి కలదు ♦ శుభకార్యములకు ఆర్డర్లపై టిఫిన్, మీల్స్ సప్లయి చేయబడును

సౌకర్యాలు: ఎయిర్ కండీషన్డ్‌తో త్రీస్టార్ హోటల్‌కు ధీటుగా, ఇంటిల్లిపాదిని మైమరపించే చక్కని వసతిసౌకర్యాలతో ఇండియన్, తండూరి, చైనీస్, మొగలాయి, మరెన్నో ఐటమ్స్

శుభవార్త: రైలు / బస్సు ప్రయాణంలో కావలసిన లంచ్ మరియు డిన్నర్ పార్శిల్స్ ప్యాకెట్స్ ఫోన్ ద్వారా త్వరితంగా అందించబడును.

సదా మీ సేవలో...



'అమరావతి' కృష్ణారెడ్డి

అమరావతి రెస్టారెంట్ A/c
వెజ్ & నాన్‌వెజ్
కాపువీధి ఎదురుగా, నెల్లూరు. ఫోన్ : 3334373

ఇది పరిపాలనా? వ్యాపార పాలనా?

మన రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్నది ప్రజా పాలనా? లేక వ్యాపార పాలనా? అన్న సందేహం కల్గుతున్నది. ఆర్థిక సంస్కరణలు అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్న ప్రచారం, ఆ పేరుతో తీసుకుంటున్న చర్యలు ఈ ప్రశ్నకు తావు కల్పిస్తున్నాయి.

బిల్లులు చెల్లించలేదని హైదరాబాద్ సిటీలోని యునాని ఆస్పత్రికి కరెంట్ కట్ చేశారు విద్యుత్ అధికారులు. రోజుకు వెయ్యిమందికి పైగా రోగులు వచ్చి పోయే ధర్మాస్పత్రి ఇది. వారందరు నిరుపేదలే. ఏ కొంచెం స్థోమత కల్గిన వారు కూడా ధర్మాస్పత్రులలో పాదం పెట్టడం ఎప్పుడో మానివేశారు. ఆస్పత్రిలో ఇన్‌పేషంట్లుగా వుండే వారి సంఖ్య కూడా రెండువందలకు పైగా వుంటుంది.

ఆ ప్రక్క రోజు అదే హైదరాబాద్ నగరంలోని గాంధీ ఆస్పత్రిలో ఆపరేషన్ థియేటర్ పై కప్పు నుంచి సున్నపు పెళ్లలు రాలి పడ్డాయి. ఎప్పుడు కూలుతాయో తెలియని ఆ గదులలో ఆపరేషన్లు చేయడం ప్రజల ప్రాణాలతో చెలగాటమాడడమేనని భావించిన డాక్టర్లు ఇక నుంచి తాము ఆపరేషన్లు చేయబోవటం లేదని ప్రభుత్వానికి అల్టిమేటం ఇచ్చారు. డాక్టర్లు తీసుకున్నది సరైన నిర్ణయం. కడుపు కోసి ఆపరేషన్ చేసే సమయంలో పై నుంచి సున్నం పొడి రాలి పడితే ఇక ఆ రోగికి సోకే ఇన్ఫెక్షన్ నయం చేయడానికి ఎంత ఖరీదైన మందులు పనిచేయవు. తెలంగాణా ప్రాంతంలోని జిల్లా ఆస్పత్రుల డాక్టర్లు కూడా తమకు అలివి కాని పెద్ద శస్త్ర చికిత్సలు అవసరమైనప్పుడు గాంధీ ఆస్పత్రికి పంపుతున్నారు రోగులను. కొన్ని వేల మంది నిరుపేదలు ఆరోగ్యం కోసం వెతుక్కుంటూ వచ్చే కీలకమైన వైద్యశాల ఇది.

ఈ ఆస్పత్రులు ఈ గతి పట్టడానికి కారణం - ప్రభుత్వం నుంచి వాటికి రావలసిన నిధులు రాకపోవడం. ధర్మాస్పత్రులు కరెంట్ బిల్లు కట్టాలన్నా, కూలిపోయే కప్పు రిపేర్ చేసుకోవాలన్నా నిధి ఇవ్వవల్సింది రాష్ట్ర ప్రభుత్వం మాత్రమే. బడ్జెట్‌లో ఆ మేరకు కేటాయింపులు కూడా వుంటాయి. కాని చంద్రబాబు అధికారంలోకి వచ్చినప్పటి నుంచి బడ్జెట్ కేటాయింపులకు అర్థం లేకుండా పోయింది. ఎంత డబ్బు చాలడం లేదాయనకు. ఏమి చేస్తున్నాడో, ఎక్కడ ఖర్చు పెడుతున్నాడో ఆ పరమాత్ముడికి ఎరుక. ప్రభుత్వం డబ్బు ఇచ్చి, ఆస్పత్రి అధికారులు బిల్లు కట్టకుండా టలాయించి వుంటే కరెంట్ కట్ చేయడం న్యాయం. కాని డబ్బే ఇవ్వకుండా బిల్లు కట్టమంటే డాక్టర్లు తమ జేబులోంచి ఇవ్వలేరు కదా? ఈ సంగతి విద్యుత్ అధికారులకు తెల్సు. అయినా కరెంట్ కట్ చేసేశారు వారు. వారికి పైనుంచి వచ్చిన ఆదేశాలు అట్లా వున్నాయి.

పేద ప్రజలకు ప్రాణ దానం చేసే ధర్మాస్పత్రులకు పాతిక వేల లోపు కరెంట్ బిల్లు చెల్లింపుకు కాని; ఒకటి రెండు లక్షలు మించని భవనం రిపేర్లకు కాని రాష్ట్ర ప్రభుత్వం దగ్గర డబ్బు లేదు. అయితే, అదే హైదరాబాద్ నగరంలో, ముఖ్యమంత్రి ప్రతి రోజు సెక్రటరియేట్‌కు వెళ్లే దారిలోని బంజారాహిల్స్ ఒకటో నంబరు రోడ్లో ఇటీవల కొన్ని విద్యుత్ దీపాలు బిగించారు. ఒక్కొక్క కూతలో బిగించిన నూతన తరహా వీధి దీపం ఖరీదు - అక్షరాలా ఆరు లక్షల రూపాయలు మాత్రమే. ఈ రోడ్ మొత్తానికి ఈ వీధి దీపాల ఖర్చు కోటి రూపాయలకు మించింది.

ఈ రోడ్లో ఫైవ్ స్టార్ హోటళ్లు వున్నాయి. విదేశాల నుంచి వచ్చే వ్యాపార ప్రతినిధులు, ప్రపంచ బ్యాంకు అధికారులు ఈ హోటళ్లలో బస చేస్తుంటారు. వారి దృష్టిలో హైదరాబాద్ నగరం కళకళ లాడుతూ కన్పించాలనే వుద్దేశ్యంతో ఇన్ని లక్షలు ఖర్చుపెట్టి వీధి దీపాలు బిగించింది రాష్ట్ర ప్రభుత్వం.

ఈ మధ్య హైదరాబాద్ నగరం సందర్శించిన ఒక విదేశీ ప్రధాన మంత్రికి శిల్పా రామంలో విందు ఇచ్చాడు ముఖ్యమంత్రి. ఆ సందర్భంలో ఆ దేశాధినేతను స్వాగతించడానికి అక్కడ పర్చిన కార్పెట్లు అద్దెకు తెచ్చారట. వాటి అద్దే ఎంతో తెలుసా - ఒక రాత్రికి అక్షరాలా ఐదు లక్షల రూపాయలు. అంతకు ముందు జరిగిన పారిశ్రామికవేత్తల సదస్సు కోసం కూడా ఇదే కార్పెట్లు, ఇంతే అద్దె ఇచ్చి తెచ్చి పరిచారట. ఆ రోజు ఆ విందుకైన ఖర్చు 3 లక్షల రూపాయలు. ఒక్కొక్క మనిషికి ఒక్క పూట భోజనానికి 3వేల రూపాయల లెక్కన ఒక ఫైవ్‌స్టార్ హోటలీకు విందు కాంట్రాక్ట్ ఇచ్చారట.

ఆ విందులో పరిచిన తివాచీ అద్దే కోటాయిస్తే - పైన చెప్పిన రెండు ఆస్పత్రుల సమస్యలు శాశ్వతంగా పరిష్కారమవుతాయి. కొన్ని వేల మంది పేద ప్రజలకు స్వస్థత చేకూరుతుంది. ఆ పని చేయడానికి ప్రభుత్వం దగ్గర డబ్బు లేదు; కాని విదేశీ అతిథుల మెహర్బానీ కోసం పరిచే కార్పెట్లకు ఒక రాత్రికి ఐదు లక్షల అద్దె చెల్లించడానికి మాత్రం నిధుల కొరత లేదు.

హైదరాబాద్ సిటీలోని ఆస్పత్రుల పరిస్థితి ఇది అయితే, ఇక

జమీన్‌రైతు

రాష్ట్రంలోని మామూలు ఆస్పత్రులు ఇంకెంత ఘోరంగా వున్నాయో వూహించుకోవచ్చు. ఒక్క ఆస్పత్రులే కాదు, ప్రభుత్వ పరంగా పేద ప్రజలకు అందజేయవల్సిన కనీస సౌకర్యాల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఇదే దివాలాకోరు పరిస్థితి నటిస్తున్నది. స్కూళ్లు, పశువుల ఆస్పత్రులు, గ్రామాలలోని రోడ్లు, మంచినీటి సరఫరా వంటివన్ని నిధుల కొరతతో తీవ్ర సమస్య ఎదుర్కొంటున్నాయి. కాని మంత్రుల విలాసాలకు, వినోదాలకు, ప్రభుత్వ అతిథుల విందులకు, ముఖ్యమంత్రి ప్రచార ప్రకటన లకు మాత్రం డబ్బు సమస్య ఎంత మాత్రం ఎదుర్కోవడం లేదు.

భవిష్యత్తులో రాష్ట్రం ఎంతో బాగా అభివృద్ధి చెంది, స్వర్ణాంధ్ర ప్రదేశ్‌గా మారి, ఇప్పుడు పిల్లలుగా వున్నవారు పెద్దయ్యే టప్పటికి దరిద్రం అన్నది కనుమరుగై పోతుందని; అందుకోసమే తాను తింటి, నిద్ర మాని పనిచేస్తున్నానని పదే పదే చెప్తున్నాడు ముఖ్యమంత్రి. అందుకోసం ఇప్పటి ప్రజలు త్యాగాలు చేయాలని కూడా పిలుపు ఇచ్చారాయన. ఆయన దృష్టిలో త్యాగం అంటే - పేద ప్రజలు ఆస్పత్రులలో మందులు లేక, స్కూళ్లలో చదువులు లేక, రేషన్ షాపుల్లో బియ్యం దొరకక, ఇళ్లలో దీపాలు వెలగక బాధలు పడాలని ఆయన కోరుకొంటున్నట్లుంది. ప్రజల కోసం కష్ట పడుతున్నాము కాబట్టి - తాము నడిచే రోడ్లలో వెలుగు తోరణాలు, తాము తినే తిండి కోసం ఫైవ్‌స్టార్ హోటళ్ల కాంట్రాక్టులు, తమను చూడను వచ్చే అతిథుల కోసం పట్టు తివాచీలు పరుస్తామన్నది ఆయన అర్థంగా కన్పిస్తున్నది.

ప్రజల పేరుతో ఒక ప్రక్క భయంకరమైన దుబారా, మరొక ప్రక్క అదే ప్రజలకు కనీస అవసరాలు తీర్చలేని దివాళాతనం. ఎమిటీ దురన్యాయం? ఈ ప్రభుత్వం చేస్తున్నది ప్రజా పరిపాలన అనడానికి ఆధారాలు దొరకడం లేదు; వ్యాపార పాలన అని చెప్పడానికి మాత్రం సందేహం అవసరం లేదు. ఎంత కాలం ఇట్లా ప్రజలను వంచిస్తాడు చంద్రబాబు? ఈ దగాకోరు పరిపాలనలోని బోలుతనాన్ని గ్రహించే పరిణతి మన పేద ప్రజలకు ఎప్పుడు వస్తుంది? *

జమీన్‌రైతు

16.2.1951

పేజీలు:12 వెల: 0-3-0

రాష్ట్ర కాంగ్రెస్ ఎన్నికలు

తిరుపతి ఎన్నికల నాటక నిషాద ఘట్టమే నిజమైతే, ఎస్.కె. పాటిల్ తలవంచుకోవలసినదే.

***

ఉదయగిరి ఎలక్షన్ కోసమే తాసిల్దారు స్టే జరిగివుంటే ఏసి.రెడ్డి సమాధానం చెప్పవలసిందే.

***

మోడేగుంట కథలో వైస్ ప్రెసిడెంట్ తలదూర్చింది నిజమైతే కోదండరామిరెడ్డి మనస్సు నొచ్చుకోవలసిందే.

***

దరిశి భోగాతంలో మహానంద ఆ ప్రక్క తల, ఈ ప్రక్క కాళ్లు దాచింది నిజమైతే జమీన్‌రైతు తోపాటు ఆ డివిజనులోని కమ్మ ప్రభావం కూడా చెంపలు వేసుకోవలసిందే.

- చిత్రగుప్తుడు

కాశ్మీర్ సమస్య పరిష్కారానికి అమెరికా అడ్డుపెట్టింది

మూడు సంవత్సరాల ఆరు మాసాలు గడిచిపోయాయి. పాకిస్తాన్, కాశ్మీర్‌పై దురాక్రమణ జరిపి - మూడు సంవత్సరాలు దొర్లిపోయాయి. కాశ్మీర్ సమస్యపై ఐక్య రాజ్యసమితికి భారత దేశం ఫిర్యాదు చేసి - మూడేళ్లు గడిచిపోయినా, ఐక్యరాజ్యసమితి కాశ్మీర్ సమస్యను ఇంత వరకు కడతేర్చ లేకపోయింది. కనీసం (కాశ్మీర్‌లో పాకిస్తాన్ దురాక్రమణ జరిపిందనే తీర్మానాన్ని అయినా) సమితి చేయలేక

50 ఏళ్ల క్రితం

పోయింది.

ప్రత్యేక పర్యవేక్షకులను, మధ్యవర్తి సంఘాలను, పరిశీలకులను పంపుతూ, లక్షలకొలది ధనాన్ని, అమూల్యమైన కాలాన్ని వృధాపరుస్తూ, కాశ్మీర్ కష్టాన్ని ఆరి పోనియ్యకుండా చూస్తున్నది. ఐక్యరాజ్య సమితి వలన కాశ్మీర్ సమస్యపరంగా ఇండియా, పాకిస్తాన్

తారువ 10వ పేజీలో

జనవాణి

రైతులకు ఆత్మహత్యలే శరణ్యమా!

రైతులు కష్టపడి పండించిన వడ్ల ధర తగ్గిపోతుంది. వారం క్రిందట పుట్టి 4,300 రూపాయలుండిన ధాన్యం ధర ఈ రోజు 3,700 రూపాయలకు పడిపోయింది. ఈ ధరల గందరగోళంలో రైతులు అన్యాయమై పోతున్నారు. వ్యవసాయ ఖర్చులు పెరిగిపోయిన ఈ రోజుల్లో గిట్టుబాటు ధరలు లేకపోతే రైతు కుటుంబాలు ఎలా బ్రతకాలి. చైనాకిలో బియ్యం 6.50పైసలకు భారతదేశానికి అమ్ముతుంది. చైనా బియ్యం ఇక్కడ అమ్మకుండా నిరోధించాలి. భారతదేశ రైతులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలి. లేకుంటే వరిపంట పండించిన రైతులు ఆత్మహత్యలు చేసుకోవాల్సి వస్తుంది.

నెల్లూరు జె.పోలిరెడ్డి

మునిసిపల్ కౌన్సిల్ తీరు మారాలి

నెల్లూరు మునిసిపల్ కౌన్సిలర్లు వ్యవహరిస్తున్న తీరు బాగోలేదు. వార్డు ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రతినిధులు ఎంతో హుందాగా వ్యవహరిస్తూ, గౌరవ మర్యాదలు పొందవలసిన కౌన్సిలర్లు మునిసిపల్ సమావేశాల్లో బజారు రౌడీల మాదిరి వ్యవహరించడం సహేతుకం కాదు. పదవి అనేది భగవంతుడిచ్చిన వరం లాంటిది. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వార్డుల్లో అనేక మంచి అభివృద్ధి కార్యక్రమాల్ని నిర్వహించి ప్రజల హృదయాల్లో నిలచిపోవాలే కాని, ఈ విధమైన వెకిలి చేష్టల వల్ల ప్రయోజనం లేదు. అధికార పక్షం, ప్రతిపక్షం అనేది ప్రజాస్వామ్య వ్యవస్థలో సహజం. కాని నెల్లూరు మునిసిపాలిటీలో ఏ కౌన్సిలరు ఏ పార్టీకి అనుగుణంగా వ్యవహరిస్తున్నారో అర్థం కావడం లేదు. గతంలో నెల్లూరు మునిసిపాలిటీలో కాంగ్రెస్ ఛైర్మన్ ఎస్. సుబ్బారెడ్డి ప్రతిపక్ష కమ్యూనిస్టు కౌన్సిలర్లుగా డాక్టర్ రామచంద్రారెడ్డి, అనంతరామయ్య, రామకోటయ్య, సేతురామిరెడ్డి వంటి మేధావులు తమ యొక్క నైపుణ్యత, వ్యవహారశైలి వల్ల ప్రజల మనస్సులలో చిరస్థాయిగా నిలచి పోయారు. అనేక కుంభకోణాలను వెలికి తీసి అధికార పక్షానికి సింహస్వప్నంగా వ్యవహరించారు. ప్రస్తుతం తెలుగుదేశం పార్టీకి మునిసిపాలిటీలో నాయకులు లేరు. ఎవరికి వారే యమునా తీరే. కాంగ్రెస్ పార్టీ హుందాగా ప్రవర్తించడం లేదు. మునిసిపల్ కౌన్సిలర్ల ధోరణి మారకుంటే సమాజానికి చాలా నష్టం జరుగుతుంది.

నెల్లూరు ఆర్.సత్యనారాయణ


నిరాశపర్చిన రైల్వే జి.ఎం పర్యటన

దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ కృతివాసన్ జనవరి 30తేది గూడూరు, నెల్లూరు, బిట్రగుంట, కావలి స్టేషన్లలో జరిపిన పర్యటన నిరాశను మిగిల్చింది. బిట్రగుంటకు ఏ రైల్వే

తారువ 10వ పేజీలో

వ్యూహం లేకుండానే ఏలాడా?

రకరకాల జిమ్మిక్కులతో ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు తన పరిపాలన కొనసాగిస్తున్నాడని మాజీ ముఖ్యమంత్రి, నరసారావుపేట ఎమ్పీ నేదురుమల్లి జనార్దనరెడ్డి విమర్శించారు. 11తేది నెల్లూరులోని తన స్వగృహం స్వర్ణముఖిలో విలేఖరులతో మాట్లాడారు. ఆరేళ్ల క్రితం అధికారంలోకి వచ్చిన



చంద్రబాబు మొదట స్వచ్ఛంద సేవ అనే నినాదం లేవదీశాడు. ఆ తర్వాత జన్మభూమి అంటూ నీరు - మీరు లోకి దిగాడు. ఇప్పుడేమో వ్యూహ పత్రా లంటున్నాడు. ఇప్పటి వరకు వ్యూహాత్మక విధానాలు లేకుండానే ఆయన పరిపాలన సాగిందా? ఇది నిజమేమో ననిపిస్తుంది. దీని మూలంగానే గత ఆరేళ్లుగా ఒక్క వాగ్దానాన్ని ఆయన నెరవేర్చలేదన్నారు. 2020కి 2కోట్ల మందికి వుద్యోగా లంటున్నాడు. ఇప్పుడేమో వివిధ శాఖల్లో వున్న వుద్యోగులను తీసేస్తున్నాడు. ఖాళీలు తిరిగి భర్తీ చేయడం లేదు. గతంలో విద్యుత్ ధరలు పెంచే సమయంలో జనవరిలో ధరలు కొంతమేర తగ్గిస్తానన్నాడు. ఫిబ్రవరి నెల కూడా దాటుతుంది. ఇప్పటి వరకు దాని వూసేలేదు. చంద్రబాబు నాయుడి హెలికాప్టర్ తిరుగుళ్లు, వీడియోకాన్ఫరెన్స్, మంత్రుల పర్యటనలకు వెచ్చించే డబ్బుల కోసం పన్నులు పెంచాల్సి వస్తుందన్నారు. నినాదాలతో, మాటలతో ప్రభుత్వాన్ని నడపలేడని, కల్లబొల్లి కబుర్లు చెబుతున్న చంద్రబాబును బద్వేలు, గిద్దలూరులలో జరుగుతున్న ఉప ఎన్నికలలో ఓడించి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలన్నారు. తెలుగుగంగ, వెలుగొండ రిజర్వాయర్లకు ఇప్పటి వరకు మోక్షం లేదని, బద్వేలు ఉప ఎన్నికల్లో బ్రహ్మంగారి మఠం రిజర్వాయర్ గూర్చి, ఈ ప్రబుద్ధుడు చెబుతున్నాడని జనార్దనరెడ్డి నిప్పులు చెరిగారు. సమావేశంలో డిసిసి అధ్యక్షుడు సి.వి. శేషారెడ్డి, మాజీ మంత్రి పసల పెంచలయ్య, దేవకుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

మద్దతుధరకే ధాన్యం కొంటాం

మిల్లర్లు, ఎఫ్‌సిఐ, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ వారు జిల్లాలో రైతుల వద్ద నున్న ధాన్యాన్ని కనీస మద్దతు ధరతో కొనుగోలు చేస్తారని జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ హామీ ఇచ్చారు. 13తేది గోల్డన్ జూబ్లీ హాల్‌లో విలేఖరులతో మాట్లాడారు. మిగతా జిల్లాల్లో గతంలో ఇదే పరిస్థితి

నెల్లూరుసంగతులు

వచ్చింది. మన జిల్లాలో రాకూడదని మొదటి నుంచి ప్రయత్నిస్తున్నాం. ఇప్పుడే కోతలు ప్రారంభమయ్యాయి. కాసింత గందరగోళం నెలకొనింది. మిల్లర్లు, ఎఫ్‌సిఐ, సివిల్ సప్లయిస్ వారితో సమావేశమయ్యాను. జిల్లాలో గోడౌన్లు ఖాళీ లేవన్నారు. వాటిని ఖాళీ చేయించే ప్రయత్నాలు మొదలుపెట్టాం. మిల్లర్లు కూడా గోడౌన్లు నిండుగా వున్నా యన్నారు. ధాన్యంలో విరుగుడు వుందం టున్నారు. అయినా ఈ ధాన్యం మొత్తం కొనుగోలు చేయమని ఆదేశించాం. ఎమ్మార్వో, ఎమ్డిఓ, మండల వ్యవసా యాధికార్లతో ఒక టీమ్ ఏర్పాటు చేశాం. వీరు రోజుకు రెండు, మూడు గ్రామాలు సందర్శించి వాస్తవ పరిస్థితులు జిల్లా అధికార్లకు తెలియజేస్తారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోలుకు 12 కేంద్రాలు పెట్టాం. సమస్యలొచ్చిన నాయుడుపేట, అల్లూరులలో కొత్తగా కేంద్రాలు పెట్టాం. ఈ కేంద్రాల్లో సూపర్ ఫైన్ రకం క్వింటాల్ 5040 రూపాయ లకు, 'బి' రకం 5010 రూపాయలకు కొంటారన్నారు. జిల్లాలో ఎంత మొత్తం ధాన్యం నిల్వలున్నా ఆ మొత్తాలను రైతులకు ఇబ్బంది కల్గకుండా కొనే బాధ్యత ప్రభుత్వం మీదే వుందని కలెక్టర్ అంగీకరించారు. ఎఫ్‌సిఐ అధికారులు పెడుతున్న ఇబ్బందులను రాష్ట్ర

కొరవ 11వ పేజీలో

పెండ్లి పట్టుచీరల నిలయం "చందన"

కంచి పట్టు చీరలు, గద్వాల్, ధర్మవరం,
వెంకటగిరి, ఫ్యాన్సీ, హ్యాండ్‌లూమ్ చీరలు
వేలాది రకాలు

అత్యంత తక్కువ ధరలకే

సూటింగ్స్ :: షర్టింగ్స్ :: రెడీమేడ్స్

చందన బ్రదర్స్

తడిసి & టంట్స, క్లాత్ షోరూమ్
ఇ.టి. రోడ్, ఫోన్: 323420
నెల్లూరు

WE ACCEPT ALL BANK CARDS

Rajl Ads. Ph: 324110



రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరుతూ నెల్లూరు అగ్రహారం బస్టాండ్ పద్మ ఐక్యపోరాట వేదిక నేతృత్వంలో రాస్తారోకో చేస్తున్న ఎమ్మెల్యే వివేకానందరెడ్డి, బిపి. భానురాణి, తదితర నాయకులున్నారు.

ఆర్టీఓ ఆఫీసులో మరో అవినీతి రాబందు!

గొర్రెలను తినేవాడు పోతే బర్రెలను తినేవాడు వస్తాడనే సామెతను రుజువు చేస్తుంది నెల్లూరు రవాణాశాఖ కార్యాలయం. ఈ కార్యాలయాన్ని అవినీతి అడ్డాగా మార్చి నెలకు నికరంగా 6లక్షలు సంపాదిస్తుండిన డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ రాధాకృష్ణమూర్తి మొత్తానికి సెలవు పెట్టి వెళ్లిపోయారు. కాని ఈయన స్థానంలో ఇన్‌ఛార్జ్ బాధ్యతలు తీసుకొన్న ఆర్టీఓ కృష్ణశాయి గతంలో పనిచేసిన అధికారికంటే మించిన ఆత్రగానిగా తయారయ్యారు. మరో నాలుగు నెలల్లో రిటైర్డ్ అయి పోతాను కదా అన్న దురాశతో; ఎలాగైనా అర్జంట్‌గా కనీసం అరకోటైనా జమ చేసుకోవాలన్న కోర్కెతో కార్యాలయంలో రకరకాల అవినీతి విన్యాసాలు మొద లెట్టారు. కార్యాలయంలో కార్లు, స్కూటర్ల జనరల్ రిజిస్ట్రేషన్, లారీలు, కార్లకు పర్మిట్లు ఇచ్చే అన్ని సీట్లలోని అధికారు లను మార్చేశారు. కార్యాలయంలో ప్రతి పనికి ఈ మధ్యే రేట్లు కూడా మారి పోయాయి. సహజంగా వాహనాల రిజిస్ట్రేషన్ కోసం ప్రభుత్వానికి కట్టే మామూలు ఫీజుతో పాటు మోటారు సైకిల్ రిజిస్ట్రేషన్‌కు 100, కార్లకు 200, లారీలకు 500 రూపాయలుగా రేట్లు లంచంగా ఫిక్స్ చేశారు. తనకు అను కూలురైన అంటెండర్ల చేత చలానాలతో పాటు ఫైల్స్‌ను ఈ ఆర్టీఓ వ్రాయిం చేస్తున్నారు. కార్యాలయానికి రిజిస్ట్రేషన్ కోసం వచ్చే కొత్త బండ్లు సహజంగా

అందినంత దోచేస్తున్నారు

బ్రేక్ ఇన్స్‌పెక్టర్లు తనిఖీ చేయాలి. ఈ తంతువల్ల వాళ్లకు మామూళ్లు ఇవ్వాల్సి వస్తుందని తలచిన ఆర్టీఓ వీటిని తన వర్గీయులైన కానిస్టేబిళ్ల చేత తనిఖీ చేయిస్తున్నారు. ఇన్‌ఛార్జి బాధ్యతలు తీసుకొన్న రోజు నుంచి ఒక్క రోజు కూడా నిర్దేశించిన రూట్లలో తిరిగే బస్సులను తనిఖీ చేయలేదు. వీరి వద్ద మామూళ్లు గుంజి ఇష్టమొచ్చిన రూట్లలో తిప్పుకోమని మౌఖిక ఆదేశాలు జారీ చేసినట్లు తెలిసింది. రవాణా శాఖ ఆధ్వర్యంలో నడిచే జిల్లా సరిహద్దుల్లోని భీమునివారిపాళెం చెక్‌పోస్టు వసూలు చేసే మామూళ్ల రేటును కూడా ఆర్టీఓ పెంచినట్లు తెలిసింది. ఒంగోలు నుంచి మద్రాస్‌కు ఎక్కువ లోడుతో బయలుదేరి వెళ్లే గ్రానైట్ లారీల వద్ద పెద్ద మొత్తంలో రాత్రిళ్లు లంచాలు వసూలు చేస్తున్నట్లు తెలిసింది. బాధ్యతలు తీసుకొన్న మూడు వారాలలోపే రెండు మిద్దెలు కొన్నారన్న ఆరోపణ ఎదుర్కొంటున్న ఈ అధికారి మిగిలిన మూడున్నర నెల పదవి కాలం లో ఎన్ని అక్రమాలు చేస్తారో ఊహించ లేం. సహజంగా ప్రతి ఆర్టీఓ కార్యాల యాన్ని ప్రతి ఆరు నెలలకొకసారి ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ తనిఖీ చేయాలి. ఈ తనిఖీ జరిగి ఏళ్లు గడిచింది. విజిలెన్స్ అధికారులు సైతం ఆర్టీఓ ఆఫీసు దరిదాపులకు రాకపోవడం వెనుక ఏదో మతలబు దాగున్నట్లుంది. ప్రస్తుతం ఆర్టీఓ ఆఫీసులో అవినీతి గేట్లు బార్లా తెరిచేసి వున్నాయి. దోచుక తినాలను కొనేవారు ఓపికున్నంత వరకు దోచుక తింటున్నారు.

బదలీల మతలబుల్లో లంచాల మతాబులు

కాకి అరుస్తుంటే... కరవాడు ఎండుతుందనే పాత సామెతను జిల్లా విద్యాశాఖాధికారి జయచంద్రకుమార్ బాగా వంట బట్టించుకున్నారు. ఉపా ధ్యాయుల రేషనలైజేషన్ ప్రక్రియ పూర్తయ్యాక తాను దాచిపెట్టిన 80 పోస్టులకు మార్కెట్‌లో రేటు పెట్టి అమ్ముకొన్న డిఇఓ, విద్యాశాఖ డైరక్టర్ ఆర్‌సినెం.411/ఇ-2/2000 పేరిట డిశెంబర్ 29తేదిన జారీ చేసిన ఉత్తర్వు లతో మరికొన్ని జిమ్మిక్కులు చేశారు. దీని ద్వారా కూడా డిఇఓ తన జేబులు నింపుకున్నారు. ప్రభుత్వం జారీ చేసిన ఈ జి.ఓ. పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో గత మూడేళ్లుగా 0 నుంచి 20శాతం వస్తున్న స్కూళ్లలో మెరుగైన ఫలితాలను సాధించను ఉద్దేశించింది. ఇటువంటి స్కూళ్లకు 8కిలోమీటర్ల పరిధిలో వుండే స్కూళ్ల నుంచి ఉపాధ్యాయులను పదవ తరగతి పరీక్షలయ్యే వరకు డిప్యూటేషన్ వేయాలి. కాని బదలీలు చేయిస్తానని ముందుగానే భారీ మొత్తాలు తీసుకొన్న ఉపాధ్యాయులను సంతృప్తిపర్చను వందల కిలోమీటర్ల నుంచి తీసుకొచ్చి వీరికి ఆ స్కూళ్లలో డిఇఓ పోస్టింగు లిచ్చారు. వీటిలో పదవ తరగతి లేని స్కూళ్లు కొన్నివుంటే, పదవ తరగతి విద్యార్థులకు బోధించనుఅర్హతలేని

జి.ఓ.లను అడ్డంపెట్టి అడ్డదిడ్డమైన పనుల్లో డి.ఇ.ఓ.

సెకండరీ గ్రేడ్, డ్రాయింగ్ టీచర్లను సైతం డిఇఓ ఈ జి.ఓ.ను సాకుగా చూపి డిప్యూటేషన్లు వేసి ఔరా అనిపించారు. పదవతరగతి పరీక్షలు దగ్గరకొచ్చిన సమయంలో వేసిన ఈ డిప్యూటేషన్లు కొన్ని పాఠశాలల్లో గందరగోళ వాతా వరణాన్ని సృష్టిస్తున్నాయి.

డిఇఓ మదివర్తిపాళెంలో హిందీ పండిట్‌గా పనిచేస్తున్న విజయలక్ష్మి అనే టీచర్‌ను కావలి జిల్లా పరిషత్ హైస్కూ లకు మార్చి; అక్కడ పనిచేస్తున్న కరీంను ఇక్కడకు మ్యూచువల్ డిప్యూటేషన్ వేశారు. నిడిగల్లు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో డ్రాయింగ్ టీచర్‌గా పనిచేసే రవీంద్రను వెంకటగిరి బడ్పీ హైస్కూల్‌కు మార్చారు. ఈ టీచర్ ఏవిధంగా పదవ తరగతి ఫలితాలను ప్రభావితం చేస్తాడో డిఇఓ గారికే ఎరుక? ఉపాధ్యాయ నేత గాలయ్య కుమార్తె ఎన్‌జిటి టీచర్ పద్మజను దివిఆర్‌పాలెం - వెంకటాచలం నుంచి బుజబుజనెల్లూరు బడ్పీ హైస్కూల్‌కు మార్చడం వెనుక ఒక ఉపాధ్యాయ వర్గం మద్దతు కోరడ మేనని ప్రత్యేకంగా చెప్పుక్కర లేదు. ఇదిగాక కొన్ని తమాషా డిప్యూటేషన్లు డిఇఓ వేశారు. బాలాయపల్లి మండలం లోని అరిగేపల్లిలో పనిచేస్తున్న సాయి జయరామన్ అనే సెకండరీగ్రేడ్ ఉపాధ్యా యుడ్ని పదవ తరగతి అసలే లేని

కొరవ 11వ పేజీలో

పేదలందరికీ పక్కా గృహాలు

రాష్ట్రంలోని పేదలందరికీ పక్కా గృహాలు నిర్మిస్తామని ఆర్థికమంత్రి ఆదాల ప్రభాకర్‌రెడ్డి చెప్పారు. బుచ్చిరెడ్డిపాళెం బిజవాడ గోపాలరెడ్డి పార్కులో బుచ్చి దగదర్తి, సంగం మండలాల మైక్, లైటింగ్ అండ్ డిస్కో వర్కర్స్ ఏర్పాటు చేసిన బహిరంగసభలో పాల్గొన్నారు. ఈ

ఆదాల

సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లూరు నియోజకవర్గంలో బుచ్చిరెడ్డి పాళెం ప్రత్యేకమైందని, ఈ గ్రామంలో అనేక మంది వారి వారి వృత్తులలో ప్రావీణ్యతను సంపాదించుకొన్నారని చెప్పారు. అలాగే మైక్ అండ్ లైటింగ్ వర్కర్స్ కూడా చిన్న స్థాయి నుంచి వారు అభివృద్ధి చెందాలని కోరారు. వారి సమస్యల తక్షణ పరిష్కారానికి కృషి చేస్తానని హామీ యిచ్చారు. గతంలో కొన్ని సమస్యలు తన దృష్టికి తెచ్చారని మరల కనపడలేదని చెప్పారు. గూడూరు ఎమ్మెల్యే బల్లి దుర్గాప్రసాదరావు మాట్లాడుతూ మైక్ అండ్ లైటింగ్ అసోసియేషన్‌లో గల ఎస్సీ, ఎస్టీలకు మోడల్ కాలనీలు నిర్మించాలని మంత్రిని కోరారు. ఉదయగిరి ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఏ పని కావాలన్నా అధికారులకు ఒక అర్జీ పెడితే పనులు జరగవని, తిరిగి చెయించుకోవాలని సూచించారు.అంతకు ముందు మైక్ అండ్ లైటింగ్ అసోసియేషన్ తరపున అధ్యక్షుడు రాజేంద్ర ప్రసాద్ తమ సంస్థ తరపున గుజరాత్ భూకంప బాధితులకు 5వేల రూపాయల విరాళం బహుకరించారు. కార్యక్రమంలో దేశం నాయకులు ఎర్రంరెడ్డి గోవర్ధనరెడ్డి, టంగుటూరి మల్లారెడ్డి, దానరి సుశీలమ్మ, దుగ్గొట్టి హరిబాబు, రంగనాథం, ఎం.వి. శేషయ్య తదితరులు పాల్గొన్నారు.



కావలి జవహర్‌భారతి కాలేజిలో గోల్డెన్‌జూబ్లీ డైనింగ్‌హాల్‌ను ప్రారంభించిన సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాలరెడ్డి. వేదికపై ఎమ్మెల్యే విజయరామిరెడ్డి, మంత్రులు ప్రభాకర్‌రెడ్డి, దేవేంద్రగౌడ్, ఎల్లసిరి శ్రీనివాసులురెడ్డి వున్నారు.

సిడిసికి మళ్లీ సుబ్బారెడ్డి పెత్తనం

కోవూరు షుగర్ ఫ్యాక్టరీ చెరకు అభివృద్ధి మండలి ఛేర్మన్‌గా పోతిరెడ్డి పాళెంకు చెందిన నలుబోలు సుబ్బారెడ్డిని తిరిగి మళ్లీ నియమించారు. గతంలో చెరకు అభివృద్ధి మండలి ఛేర్మన్‌గా పని చేస్తున్న నలుబోలు వీరరాఘవరెడ్డి వాత్య అనంతరం, ఆయన కుమారుడైన సుబ్బారెడ్డి మొదటిసారిగా ఎన్నికైన

జిల్లావార్తలు

విషయం తెలిసిందే. ఎన్నికైన సందర్భంగా సుబ్బారెడ్డి విలేఖరులతో మాట్లాడుతూ ఛేర్మన్‌గా గత ఒకటిన్నర ఏడాది కాలంలో చాలా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. ఈసారి ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలకు లింకురోడ్లు, నెల్లూరులో వున్న సిడిసి ఆఫీసును ఫ్యాక్టరీ ఆవరణంలోకి మార్చడం, తదితర అంశాల మీద దృష్టిని కేంద్రీకరిస్తున్నట్లు తెలిపారు. వర్గ విభేదాలకు, పార్టీలకు అతీతంగా పనిచేస్తానని ఈ పదవిని యిప్పించిన మంత్రి ఆదాల ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డిలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

కిరణ్‌కుమార్‌ను అధ్యక్షునిచేయనుతంటాలు

గూడూరు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షునిగా శీలం కిరణ్‌కుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నిక చేయించేసరికి ఎమ్మెల్యే బల్లి దుర్గాప్రసాద్ తలప్రాణం తోకకొచ్చింది. చాలా రోజులుగా పట్టణాధ్యక్షునిగా వున్న శీలం కిరణ్‌కుమార్ కార్యకర్తలతో కలసి మెలసి పనిచేసే తత్వం కాదు. అందువల్ల తిరిగి ఆయననే అధ్యక్షునిగా ఎన్నుకోవాలనే సరికి కార్యకర్తల్లో అసహనం బయలు దేరింది. మెజార్టీ కార్యకర్తలు మాజీ మునిసిపల్

తొరవ 12వ పేజీలో

దొంగలకోసం "దోచింది" వచ్చేదెట్టా?

తడ, నాయుడుపేట వద్ద జరిగిన బస్సు దోపిడి కేసుల్లో కొందరు దొంగలు దొరికి పోలీసుల ప్రాణం మీదకు తెచ్చారు. ఓజిలి పోలీసుల చేతికి పై రెండు దొంగతనాలకు బాధ్యులైన ముగ్గురు దొంగలు దొరికారు. వెనువెంటనే ఎస్పీ శ్రీనివాసరెడ్డి మిగిలిన దొంగలను పట్టుకొనే బాధ్యత ఎఎస్పీ రవికుమార్ మూర్తికి అప్పగించారు. స్వతహాగా రవికుమార్ మూర్తి కాస్త జల్సా మనిషి. దొంగల దర్యాప్తునకు ఆయన చెన్నైలోని ఓ త్రీస్టార్ హోటల్‌లో బసచేశారు. ఆయన నేతృత్వంలో కేసు విచారణకు బయలుదేరిన గూడూరు డిఎస్పీ, పొదలకూరు, కావలి సిఐలు, నలుగురు ఎస్ఐలు సూళ్లూరుపేటలోని లాడ్జిల్లో బస చేశారు.ప్రతినిత్యం టాటా సుమోలు, బెంపోల్లో చెన్నై వెళ్లేవారు. ఒక్కొక్క వాహనానికి ప్రతినిత్యం వెయ్యి రూపాయలు బాడుగ, ఆయిల్, డ్రైవర్ల బత్తాలు కలసి ఈ దర్యాప్తు తడిసి మోపెడయ్యింది. మధ్యలో చెన్నైలో ఎఎస్పీ గారి పుట్టిన రోజు వేడుకలను ఈ బృందమే భర్చుపెట్టి చేయాల్సి వచ్చింది. ఈ మొత్తాలన్నింటికి గాను తడ ఎస్ఐ హసనయ్య 70వేలు, సూళ్లూరుపేట ఎస్ఐ సురేష్ 30వేలు, నాయుడుపేట ఎస్ఐ దిలీప్‌కుమార్ 30వేలు, శ్రీహరికోట ఎస్ఐ గౌస్‌బాషా 20వేలు అప్పుతెచ్చి ఖర్చు పెట్టారట. సహజంగా ఈ విధంగా ఖర్చుపెట్టిన డబ్బును రికవరీ చేసిన సొమ్ములోంచి ఇచ్చేస్తుంటారు. అలా కాకుంటే ఎస్ఆర్

ఎస్.ఐ.ల అయోమయం

అకౌంట్ నుంచైనా ఇస్తారు. కాని రికవరీ 15లక్షలే కావడంతో తాను ఖర్చు పెట్టించిన ఒకటిన్నర లక్ష ఇవ్వను ఎఎస్పీ ఒప్పుకోక పోవడంతో, నలుగురు ఎస్ఐలు లబోదిబో మంటున్నారు. తాము ఈ డబ్బును తిరిగి సంపాదించుకోను జనం మీద పడక తప్పదంటున్నారు. ఎఎస్పీ గారి హోం డిపార్ట్‌మెంట్ ఆదేశిస్తే బంగ్లాలో పనిచేసే ఆర్డర్లీలు, ఎఎస్పీకి తిరుపతిలో వున్న కంప్యూటర్ సెంటర్‌కు కర్టెన్లు, ఇంటికి ప్రొవిజన్లు తెచ్చారట. ఇవి ఇచ్చిన వారు ఈ విషయాన్ని ఎఎస్పీకి చెప్పగా తెప్పించిన వారిని ఏమి అనక, తెచ్చిన ఆర్డర్లీలను మాత్రం బాగా తిట్టారట. భలే వుందే... ఈ పోలీసు నీతి!

రోడ్డు సేఫ్‌టి అధారిటి ఏర్పాటు

రోడ్డు ప్రమాదాలను తగించేందుకు వీలుగా రోడ్డు సేఫ్‌టి అధారిటీని ప్రప్రథమంగా మన రాష్ట్రంలో ఏర్పాటు చేస్తున్నట్లు హోం మంత్రి దేవేంద్రగౌడ్ చెప్పారు. శనివారం కావలి నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల

తొరవ 8వ పేజీలో

రక్తం ధారపోసిన రైతుకు రిక్తహస్తం

జిల్లాలో వరికోతలు మొదలయ్యి మార్పిళ్లు జరుగుతున్న ప్రస్తుత తరుణంలో అమ్ముకొనేందుకు గిట్టుబాటు ధర లేక రైతులు అల్లాడిపోతున్నారు. దళారులు, మిల్లర్లు కుమ్మక్కై ధాన్యం కొవడం ఒక్కసారిగా తగ్గించేశారు. దీంతో గతవారం రోజుల్లో ధాన్యం ధరలు బాగాపడిపోయాయి. పంట పండించేందుకు పడిన కాయకష్టం, పెట్టిన పెట్టుబడులకు తగిన గిట్టుబాటు ధర లేక జిల్లాలోని రైతన్నలు అల్లాడి పోతున్నారు. జిల్లాలో ఈ సీజన్‌లో లక్ష 27వేల 977 హెక్టార్లలో పరిపంట వేశారు. మొత్తం మీద 6.4లక్షల టన్నుల పంట చేతికొస్తుందనేది అంచనా. ఫిబ్రవరి నెలలో 15,945 హెక్టార్లలో పంటకోత కొస్తుంది. దీనివల్ల ఈ నెలలో 80వేల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి జరుగుతోంది. మార్చి నెలలో మరో 50,567 హెక్టార్లలో పరికోస్తారు. దీనివల్ల 2.53లక్షల టన్నుల ఉత్పత్తి జరుగుతుంది. ఏప్రిల్‌లో 33,476 హెక్టార్లు, మే నెలలో 27,989 హెక్టార్ల కోత జరిగి 3.17 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి వస్తుంది.

జిల్లాలో ఈ యేడాది ప్రధానం ఎంటియు - 1001రకం, ఎల్.ఎల్.ఆర్.టి.

గిట్టుబాటు ధరల్లేక అల్లాడుతున్నారు

145, ఐ.ఆర్-64, అన్ని రకాల మసూరిలను వేశారు. ఇవన్నీ గ్రేడు `ఎ' రకం ధాన్యం. దీనికి ప్రభుత్వ మద్దతు ధర ప్రకారం పుట్టి 4,590 రూపాయలకు కొవాలి. కాని ఈ రకం ధాన్యాన్ని ప్రస్తుతం 3,800 రూపాయలకి కొనేవారు లేరు. సిడిఆర్ 1009 మూడు పిడికిళ్లు, 9614 పన్నాలు, 8692 లావులు, 2508 సున్నాలు, ఎన్.ఎల్.ఆర్.2799, ఐఇటి 5656 వంటి తక్కువ రకం `బి' గ్రేడు రకాన్ని 4,335 రూపాయల కొంటారని ప్రభుత్వం చెబుతుండగా 3,600 రూపాయలకు సైతం కొనేవారు లేరు. కొనుగోళ్లకు కాకుటూరులోని ఎఫ్‌సిఐ గోడౌన్, నవలాకులతోటలోని వైఎడిపో, వెంకటేశ్వర పురంలోని సెంట్రల్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ గోడౌన్, నార్తురాజుపాళెం ఎఫ్‌సిఐ గోడౌన్, గూడూరు, కావలిలోని స్టేట్ వేర్ హౌసింగ్ గోడౌన్లలతో, అల్లూరు, నాయుడుపేటల్లో మరో రెండు ప్రత్యేక గోడౌన్లు ఏర్పాటు చేశారు. కాని ఇక్కడి సిబ్బంది మట్టిబెడ్డలు, రాళ్లు, తప్ప, తాలు, రంగు మారాయని, పురుగు పట్టాయని, నాసిరకాలని, కుంచించుకొన్నవి, ముడుచుకున్నవి, తేమ వున్నాయనే సాకులు చెబుతూ ధాన్యాన్ని

తొరవ 8వ పేజీలో

ప్రథమ వర్ధంతి



మా తండ్రి

వంగవరపు వెంకటరమణా రెడ్డి గారు

స్వర్గస్తులై 24.2.2001 తేదికి సంవత్సరం పూర్తవుతుంది.
వారిని సంస్మరిస్తూ, వారి **ప్రథమవర్ధంతి**
24.2.2001 తేది పాటూరులోని మా స్వగృహమున
జరుగుతుంది. తెలియగోరుతాము.

వీరారెడ్డి, విజయసేనారెడ్డి, కవిత

భార్య : సరోజనమ్మ తమ్ముడు : వెంగళరెడ్డి-మదయంతమ్మ
కొడుళ్లు : ధరణిజ, ప్రేమలత అల్లుడు : దేవరపల్లి రమాధర్ రెడ్డి
మనుమళ్లు, మనుమరాళ్లు : వెంకటచైతన్య, కావ్య, సుశీత, బృందావతి, ప్రతిమ, జనార్దన్

నెల్లూరు వదంతులు

పోలీసుల అదుపులో సిటీ ఫైనాన్స్ గోపాల్

సిటీ ఫైనాన్స్‌ను స్థాపించి నెల్లూరు, మద్రాస్‌లలో పలువురు నెత్తిన కుచ్చు టోపీ పెట్టిన గాదంశెట్టి గోపాల్‌ను టూటౌన్ పోలీసులు అదుపులోకి తీసుకొన్నారు. గోపాల్‌ను సిటీ ఫైనాన్స్ వ్యవహారాల కేసులో కాకుండా మరో ఫీటింగ్ కేసులో పోలీసుల చేతికి చిక్కాడు. సింగరాయకొండకు చెందిన దర్శి వెంకట గురుమహేష్ వద్ద గోపాల్ 13లక్షలు అప్పు తీసుకొన్నాడట. తాను స్టోన్‌హౌస్‌పేటలో కట్టే అపార్టుమెంట్‌లో అతనికి భాగం ఇస్తానని ఒప్పందం కుదుర్చుకొన్నాడట. కాని 1994 నుంచి తీసుకొన్న డబ్బులివ్వక, అపార్టుమెంట్‌లో భాగం ఇవ్వక చికాకు పెడుతున్నాడట. దీనికి తోడు తాను కూలీకి పెట్టుకొన్న రౌడీచేత మహేష్‌ను బెదిరించాడట. దీంతో మరో మార్గం కానరాని మహేష్ 15తేది జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరెడ్డిని ఆశ్రయించి న్యాయం చేయమని కోరాడు. వెనువెంటనే ఈ విషయాన్ని ఎస్పీ టూటౌన్ పోలీసులకు చెప్పి, గోపాల్‌పై కేసు నమోదు చేయమన్నారు. ఇప్పటి వరకు గోపాల్ దగ్గర వేలాది రూపాయలు తిన్న ఎస్‌ఐ రవిచంద్ర గత్యంతరం లేక గోపాల్‌ను అదుపులోకి తీసుకొని స్టేషన్‌లో రాచమర్యాదలతో చూసుకొంటున్నారు.

ఎంఇఓను కొట్టిన టీచర్ సస్పెన్షన్

తాను కోరిన చోట తన భార్యకు పోస్టింగ్ ఇవ్వలేదని నెల్లూరు రూరల్ మండల విద్యాశాఖాధికారి వరిప్రసాద్‌ను చెప్పుతో కొట్టిన టీచర్ ఎల్.పెంచలరావును డిఇఓ సస్పెండ్ చేశారు. డిఇఓ జయచంద్రకుమార్ నిబంధనలకు విరుద్ధంగా పెంచలరావు భార్యను నెల్లూరుకు బదలీ చేశారు. పెంచలయ్య, ఎంఇఓను కలసి చంద్రబాబు నగర్ లో పోస్టింగ్ కోరగా ఆయన ససేమిరా కాదన్నాడు. దీంతో ఎంఇఓను కొట్టిన పెంచలయ్య, తెలివైన పథకం వేసి తన భార్యను ఎంఇఓ చెరచబోయాడని పోలీసు కేసు పెట్టాడు. విద్యావ్యవస్థకు మాయని మచ్చగా మిగిలిన ఈ వ్యవహారంపై కలెక్టర్ విచారణకు ఆదేశించారు. విచారణాధికారి నెల్లూరు ఆర్డీఓ వెంకటేశ్వర్లు ఇచ్చిన వాస్తవ నివేదిక ఆధారంగా పెంచలయ్య బండారం బట్టబయలయ్యింది. దీంతో కలెక్టర్ ఆదేశాల మేరకు పెంచలయ్యను డిఇఓ సస్పెండ్ చేయక తప్పలేదు. ఇది ఇలా ఉండగా ఎంఇఓను కొట్టిన విషయం వాస్తవమని తేలడంతో త్రీటౌన్ పోలీసులు పెంచలయ్యపై ఇంకొక కేసు నమోదు చేసినట్లు తెలిసింది. ఉపాధ్యాయుల పరువును పలు సందర్భాల్లో బజారుకీడ్చిన ఈ టీచర్‌పై పున్నతాధికారులు కఠిన చర్యలు తీసుకొంటే, భవిష్యత్తులో మరొకరు ఇటువంటి పనులకు పూనుకోరు.



కవిత్రయ జయంత్యోత్సవాల్లో ప్రసంగిస్తున్న వక్తలు కుసుమకుమారి, శేషకుమార్, ఓరాంజనేయులు. పి.వి. రమణారెడ్డి, టి.వి. రెడ్డి కూడా చిత్రంలో వున్నారు.

ఆడిటర్స్, చార్టర్డ్ అకౌంటెంట్స్ విరాళం

నెల్లూరు జిల్లా ఆడిటర్స్ అసోసియేషన్ మరియు చార్టర్డ్ అకౌంటెంట్స్ అసోసియేషన్ సభ్యులు గుజరాత్ భూకంప బాధితులకు తమ సంస్థ సభ్యుల ద్వారా లక్షా 26వేల 733 రూపాయలు విరాళంగా సేకరించారు. ఈ మొత్తాన్ని జిల్లా కలెక్టర్ కె.ప్రవీణ్ కుమార్‌ను కలసి 13తేది అందించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఆర్వీఎస్ నాయుడు, టి.శ్రీనివాసులు, చార్టర్డ్ అకౌంటెంట్స్ ఐ. సుందరరాజారావు, ఎ. శంకర నారాయణ, ఎ. పుండరీ కాక్ష్యం, కె.శ్రీనివాసులు, ఎం.నాగేశ్వరరావు, ఐ.సుధాకర్‌రావులు పాల్గొన్నారు.

లయ సాంస్కృతిక కార్యక్రమం 20న!

నాటకానికి పూర్వ స్థితి తీసుకరావాలని నెల్లూరులో `లయ' పేరిట ఒక సాంస్కృతిక సంస్థ స్థాపించి కొందరు ఔత్సాహిక యువకులు పలు కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నారు. 20తేది టౌన్‌హాల్‌లో కాసింత పెద్ద కార్యక్రమం పెడుతున్నారు. దీనికి జైలర్ అనంతరావు, మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధనరెడ్డి, డిపిఆర్వో వెంకటరత్నం, వేదాంతం సంగమేశ్వర శాస్త్రి, లెక్చరర్ ఖలీల్‌బాషా, సినీనటి కుమారి సఖి, దర్శకుడు ఎన్.ఎస్.రెడ్డి ముఖ్యఅతిథులుగా విచ్చేస్తున్నారు. ఈ సందర్భంగా గుర్తింపుకు నోచుకొని ప్రతిభావంతులైన కళాకారుడు, అల్లూరి యుడు బడబాగ్ని ఆంజనేయరాజును సన్మానిస్తున్నారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాల తోటి, హాస్య కదంబం `మేడమ్ క్లీన్ అండ్ గ్రీనమ్మ' నాటిక వేస్తున్నారు. నాటకాభిమానులు ఈ కార్యక్రమానికి వచ్చి ప్రోత్సహించమంటున్నారు నిర్వాహకులు మండే చంద్ర శేఖర్, బి.కళాసాగర్, జి.విజయకుమార్.

రాజరాజేశ్వరమ్మ సన్నిధిలో శివరాత్రి

నెల్లూరు దర్గామిట్టలోని రాజరాజేశ్వరమ్మ దేవస్థానంలో ప్రతిష్ఠించిన మీనాక్షిసమేత సుందరేశ్వరస్వామికి మహాశివరాత్రిని పురస్కరించుకొని బ్రహ్మోత్సవాలు మొదటిసారిగా నిర్వహిస్తున్నారు. ఇవి 18తేది నుంచి 24తేది వరకు జరుగుతాయి. ప్రతిదినం మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు, యాగం, అష్టోత్తర సహస్రనామార్చన, లింగోద్భవాభిషేకం, నందిసేవ నగరోత్సవం నిర్వహిస్తున్నారు. ఈ బ్రహ్మోత్సవాలు మహా గణేష్‌యోగి నేతృత్వంలో జరుగుతాయని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త రత్నం సుందరరాజు, కార్యనిర్వహణాధికారి వర్ధినేని సాయిబాబా తెలియజేస్తున్నారు. రాజేశ్వరమ్మ భక్తులను ఈ కార్యక్రమానికి తరలిరమ్మంటున్నారు.

బివిఎస్ఎం గర్ల్స్ స్కూల్‌లో వాటర్‌ట్యాంక్

నెల్లూరులోని బివిఎస్ఎం గర్ల్స్ ఉన్నత పాఠశాలలో వాటర్ ట్యాంక్‌ను రమేష్ భగవాన్ దాసా 15తేది ప్రారంభించారు. ఈ ప్రాంతీయులు తిరువీధి సుబ్బమ్మ రాజమ్మల దాత్రు త్వంలో ఈ ట్యాంకును నిర్మించారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ వి. కామ


తరువ 7వ పేజీలో

12 అం॥ ఖాళీ స్థలం
తిప్పరాజువారి వీధిలో
(కన్‌గన్ హాలు ప్రక్కన), నెల్లూరు.
అమ్మబడును.
వివరములకు:
ఐశ్వర్య ఆర్ట్ ప్రింటర్స్, ☎ 327463

వ్యవసాయ పనులు చూచేందుకు
మనిషి కావలెను
నెల్లూరుకు 26 కి.మీ. దూరం పొలంలో అక్కడే వుంటూ వ్యవసాయ పనులు చూచేందుకు అనుభవమున్న మనిషి వెంటనే కావలెను.
V.K.M., Upstairs, 16/1079
కాసుభేలవారి అగ్రహారం
బిగతోట, నెల్లూరు

రొయ్యల పాలం లీజుకు
మనుబోలు మండలం, పల్లవ గ్రానైట్స్ చేరువలో రొయ్యల గుంటలకు అనుకూలమైన 16 ఎకరముల పాలం లీజుకు ఇవ్వబడును. వివరములకు సంప్రదించండి.
ఫోన్: 329661

పై అంతస్తు బాడుగకు
నెల్లూరు, బాలాజీనగర్, 27-I-617, 15th క్రాస్ రోడ్డు, వినాయకుని గుడి దగ్గర, రెండు బెడ్‌రూములు, అటాచ్డ్ బాత్‌రూమ్స్, కారు పార్కింగ్ సదుపాయంతో గల మిద్దెమీద ఇల్లు బాడుగకు ఇవ్వబడును. వివరాలకు
ఫోన్: 325165 / 331530



జన్మదిన శుభాకాంక్షలు

రాజకీయ రంగంలో అనూహ్యమైన విజయాలు సాధించి, అత్యున్నత స్థానాన్ని పొంది,
దేశ రాజకీయాలలో కీలకమైన శక్తిగా కొనసాగుతున్న మా ప్రియతమ నేత,
ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, నరసరావుపేట పార్లమెంటు సభ్యులు

గౌ॥ శ్రీ నేదురుమల్లి జనార్దనరెడ్డి గారికి

66వ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ...

వారు మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించే...



రాచూరు లక్ష్మయ్య యాదవ్
నెల్లూరు జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ ఆర్గనైజింగ్ కార్యదర్శి
కరెస్పాండెంట్ - ది లిటిల్ స్వార్ ఇంగ్లీషు మీడియం హైస్కూలు
లక్ష్మీపురం, నెల్లూరు. ఫోన్: 332345, 336862

పక్షులపేరుతో

మొదటి పేజీ కొరవ

వుంది. ప్రతి ప్రకటనలో తన ఫోటో వచ్చేటట్లు చూసుకోవడం మాత్రం మరువలేదు. ఎమ్మార్వోలు, కలెక్టర్ బొమ్మ వేసి పత్రికలలో అభ్వర్‌టైజ్‌మెంట్లు ఇవ్వడం ఎప్పుడైనా చూశామా మనం?

ఈ తప్పులు చాలవన్నట్లు, డిఐజీని వత్తిడి చేసి జిల్లాలోని స్కూళ్లన్నిటి నుంచి కొన్నివేల మంది పిల్లలను పులికాట్ లేక్ తీరానికి తరలించారు. ఒక్కొక్క పిల్ల వాడి నుంచి వంద రూపాయల వరకు దండారు ఈ పర్యటనకు. డిఐజీ గారి పరిస్థితి ఈ మధ్య ఎంత మాత్రం బాగు లేదు. అయ్యవార్ల బదలీలలో అందినంత బొక్కి, గబ్బు పట్టి, విచారణ ఎదుర్కొంటున్నాడాయన. ఏ నిమిషంలోనైనా ఆయనపై చర్య తప్పక పోవచ్చునని చెప్తున్నారు. ఇటువంటి కష్ట కాలంలో తనపై చర్య తీసుకోవాల్సిన కలెక్టర్ గారు తనకొక పని చెపితే కాదనే మూర్ఖుడు కాదు కదా ఆయన. అందుకే ప్రతి స్కూల్‌కు ఫోన్ చేసి, దఫేదార్‌ను పంపి, ప్రిన్సిపాళ్లను బెదరించి మరీ పిల్లలను తరలింప చేశాడాయన. ఆయన సొమ్మేమి పోయింది? తలకు వంద రూపాయలు అందించలేక తల్లితండ్రులు అల్లాడి పోయారు.

ప్రైవేటు వ్యక్తుల దగ్గర చందాలు దండి, ప్రైవేట్ స్కూళ్ల యాజమాన్యాలను బ్లాక్ మెయిల్ చేసి మరీ సందర్శకులను సేకరించి ఈ ఫ్లెమింగో ఫెస్టివల్ జరిపించమని కలెక్టర్‌ను ఎవరు అడిగారు? చందాలు దండే దగుల్బాజీ పనికి కలెక్టర్ స్థాయి అధికారి పాల్పడితే రేపు జిల్లాలోని ప్రతి అధికారి అదే దయువుకు మళ్లుకోడని గ్యారంటీ ఏమి వుంది? అట్లా దండే అధికారులను ఈయన ఎట్లా నియంత్రించగల్లుతారు? జిల్లా ప్రభుత్వ యంత్రాంగానికంతటికి ఆదర్శప్రాయంగా వుండవల్సిన కలెక్టర్ గారు ఇటువంటి తప్పులు చేయడం మంచిది కాదు.

ఈ ఫెస్టివల్ ద్వారా ఏమి సాధించదలిచారో కూడా అర్థం కావడం లేదు. పులికాట్ లేక్ వద్దకు విహార యాత్రికులను రప్పింప చేయడం ఈ ఉత్సవ ఉద్దేశ్యమైతే, అందుకు ఇది సీజన్ కాదు. వలస పక్షులు ఈ సరస్సులోకి వచ్చేది జులై - సెప్టెంబర్ నెలల మధ్యలో; అవి ఇక్కడ గూడు కట్టుకుని, గుడ్లు పెట్టి పిల్లలు పొదిగి అక్టోబర్ - డిసెంబర్ నెలల ప్రాంతంలో; ఆ తర్వాత తమ దేశాలకు ఎగిరి పోయేది ఫిబ్రవరి నెలలో. అంటే పక్షులు ఇంటి ముఖం పట్టిన తర్వాత వాటిని చూపించే పండగ చేశారన్న మాట అధికారులు. ఫారెస్ట్ సిబ్బందికి ఈ పిట్టల పోకడ బాగా తెల్సు. కాని కలెక్టర్ ఫెస్టివల్ చేస్తానంటే కాదు అనే ధైర్యం లేక కుక్కిన పేల వలె వుండిపోయినట్లున్నారు వారు. అయితే, కలెక్టర్ చేసిన ప్రచార ఆగానికి భ్రమిసి పక్షులు చూద్దామని అక్కడకు వెళ్లిన వారికి మాత్రం నిరాశ మిగిలింది. ఎక్కడో ఒకటి, అర తప్ప కనువిందు చేసే దృశ్యాలు లేవు.

ఫ్లెమింగో ఫెస్టివల్ జరపడల్చు కుంటే, ఫ్లెమింగోలు వుండే సమయంలో జరపాలి కాని; కొత్త చిచ్చుగాడు పొద్దెరుగ దన్నట్లు తన బుర్రలో పుడుగు తొల్చి నప్పుడే ఫెస్టివల్ కూడా జరిగి తీరాలని పంతం పట్టి, జరిపించిన కలెక్టర్ గారికి నీరో చక్రవర్తికి చుట్టరికం వుంద నడం తప్పా చెప్పండి.? *

సిడబ్ల్యూసి

5వ పేజీ కొరవ

మా సేవలు మాకెంతో ముఖ్యమని.

సిఎల్పీ నేత వై.ఎస్.రాజశేఖరరెడ్డి పై యుద్ధం ప్రకటించి, పిసిసి అధ్యక్షుడు సత్యనారాయణరావును సైతం తిట్లతో దీవించిన వి. హనుమంతరావు గారికి ఎఐసిసి కార్యవర్గంలో చిన్న పదవి దొరికింది. రాష్ట్రంలో అసమ్మతి రాగం సజీవంగా వుండడం తమకు చాలా ముఖ్యమని ఈ రూపేణా స్పష్టం చేశారన్న మాట ఢిల్లీ పాదుషాలు. కాని దీని వల్ల ప్రజలలో తిరిగే సిఎల్పీ, పిసిసి నేతలు ఎంత ఇబ్బందికర పరిస్థితులు ఎదుర్కోవలసి వుంటుందో; దాని వల్ల పార్టీకి ఎంత నష్టం జరుగుతుందో మర్చిపోయారు వారు.

చంద్రబాబు వంటి చురుకైన ప్రతిపక్షనేత ప్రాభవంలో వుండే రాష్ట్రంలో పార్టీని బ్రతికించుకోవడానికి ఇటువంటి నియామకాలా చేయవల్సింది? *

చంద్రబాబు

మొదటి పేజీ కొరవ

మనం మామూలుగా కట్టే పన్నులకు, బిల్లులకు ఇవన్నీ అదనం అన్నమాట.

ఇక రైతాంగం పరిస్థితి మరీ ఘోరంగా వుండబోతోంది. 'దున్నేవాడిది భూమి... అయినా కాకపోయినా దున్నుకునే భూమికి మాత్రం 'భూ వినియోగఛార్జీ' తప్పని సరిగా చెల్లించాలి.

చాదస్తం ముదిరితే చివరకు పిల్చేగాలికి కూడా వినియోగఛార్జీ వసూలు చేయడానికి కూడా చంద్రబాబు వెనకాడేట్లు లేదు. *

నెల్లూరుముచ్చట్లు

6వ పేజీ కొరవ

క్ష్మమ్మ, విద్యా కమిటీ ఛైర్మన్ సుజనమ్మ, వార్డు కౌన్సిలర్ కిన్నెర ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వొమ్మిన సురేష్ మ్యాజిక్ షో ప్రదర్శించారు.

మాగుంట చిత్రపటా విష్కరణ

ఉదయగిరిలోని తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపంలో ఒంగోలు మాజీ ఎమ్పీ మాగుంట సుబ్బ రామరెడ్డి చిత్రపటాన్ని పిసిసి సభ్యుడు షేక్ పబ్జీర్ 14తేది ఆవిష్కరించారు. ఈ కళ్యాణ మండప నిర్మాణానికి సుబ్బ రామరెడ్డి బ్రతికున్న రోజుల్లో రెండున్నర లక్షల రూపాయలు గ్రాంటుగా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి సర్పంచ్ ఎం.సుబ్బులు, చెంచలబాబు యాదవ్, కాంగ్రెస్ నాయకులు టివిఎస్. రాజా, కృష్ణారెడ్డి, సలీం, శ్రీనివాసులు, శ్రీరాములు, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

జీనిగల వీధిలో హత్య

నెల్లూరు స్టోన్‌హౌస్‌పేట జీనిగల వీధిలో నివసిస్తున్న కంద్ర సుబ్బమ్మ (60)ను 13తేది రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేసి మెడలోని, ఇంట్లోని నగలు దోచుకెళ్లారు. సుబ్బమ్మ ఇంట్లో ఒంటరిగా వుంటుండేది. పరిచయస్తులను తప్ప మిగతా వారిని ఇంట్లోకి రానివ్వవంత జాగ్రత్తపరురాలట. మరి ఈ హత్యను తెలిసినవారి చేసి వుండవచ్చునేది ఒక అనుమానం. విజయవాడ నుంచి పోలీసు కుక్కలు వచ్చి సంఘటనా స్థలాన్ని పరిశీలించి వెళ్లాయి.

బస్సుఢీకొని బాలికమృతి

నెల్లూరు వెంకటేశ్వరపురంలోని జనార్ధనరెడ్డి కాలనీ వద్ద 15తేది కొత్తూరు - జనార్ధనరెడ్డి కాలనీ మధ్య తిరిగే దొంబస్సు ఢీకొనడంతో షేక్ చాందిని అనే రెండేళ్ల బాలిక మృతిచెందింది. బాలిక రోడ్డు దాటుతుండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ సమయంలో క్లీనర్ బస్సు నడుపుతున్నట్లు తెలిసింది.

చెరువులో పడి మరణం

నెల్లూరు మూలపేట రాచిచెట్టు సెంటర్‌కు చెందిన అంగిళవం రాజమ్మ (60), 15తేది చెరువులో పడి మృతి చెందింది. గత కొన్ని రోజులగా అనారోగ్యంగా వుంటున్న రాజమ్మ కుటుంబానికి తాను భారంగా తయారయ్యానని తలచి, చెరువులో పడినట్లు చెబుతున్నారు.

* * *

జమీన్‌రైతు

తెలుగు వార పత్రిక

అభిమాన పత్రికతో అందుకోండి అద్భుతకానుక

జమీన్‌రైతు చందాదారులందరికీ నూతన సంవత్సర బహుమతి

జమీన్‌రైతు వారపత్రికకు ఇప్పటివరకు వున్న చందాదారులందరికీ, కొత్తగా చందాదారులుగా చేరగోరే వారికి నూతన సంవత్సర కానుకగా **నిప్పో ఫ్లాష్ టార్చిలైట్** అందజేయ బోతున్నాం. **2000 డిసెంబర్ 1 తేది నుంచి 2001 మార్చి 31 తేది** లోపల చందాదారులుగా చేరే వారందరికీ ఈ కానుక అందుతుంది.

రూ.100ల చందాతో ఏడాదిపాటు జమీన్‌రైతు



అదనంగా అంతే విలువకల్గిన

నిప్పో ఫ్లాష్ టార్చిలైట్



మీరు చేయవలసిందల్లా ...

- రూ.100లు పెట్టండి జమీన్‌రైతు చందాదారులుగా చేరండి.
- మీకు గాని, మీరు సూచించిన మీ స్నేహితులు, బంధువులకు గాని వారు దేశంలోని ఏ నగరంలో వున్నాసరే వారం వారం జమీన్‌రైతు వారపత్రిక అందుతుంది.
- అదనంగా రూ.100లు విలువ గల నిప్పో ఫ్లాష్ టార్చిలైట్ కానుకగా అందజేయబడుతుంది! అంటే మీరు పెట్టింది రెండాణాలైతే మీకు తిరిగి వచ్చినట్లుందన్నమాట, పత్రిక ఉచితమని అర్థం!
- 1.12.2000 నుంచి 1.4.2001 మధ్య చందాదారులుగా చేరే కొత్తవారికి, రెన్యువల్ చేసుకొనే పాత చందాదారులకు కూడా కానుకలు అందజేయబడుతాయి.
- తమ బంధువులు, స్నేహితుల కోసం ఒకరు ఏన్ని చందాలైనా పెట్టించవచ్చు. వారందరికీ పత్రిక పంపుతాము. కానుక అందజేస్తాం! ఇతర నగరాలు, రాష్ట్రాలలో వుండి వారికి అందవలసిన పెట్టి కర్చులు కూడా మేమే భరిస్తాం!
- చందా పెట్టించిన వెంటనే రశీదుతో పాటు కానుక అడిగి తీసుకోండి, ఇతర ప్రాంతాల నుండి ఎం.ఓ. లేదా డి.డి. ద్వారా చందా పంపేవారు మా కార్యాలయానికి స్వయంగా వచ్చి కానుక స్వీకరించాలి. పోస్టులో పంపడం సాధ్యం కాదు.

సాహసోపేత వాస్తవ వార్తాచిత్రిక

జమీన్‌రైతు పత్రిక



శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానం

దుర్గామిట్ట, నెల్లూరు - 4, ఫోన్ : 322016

శ్రీ మీనాక్షి సమేత శ్రీ సుందరేశ్వరస్వామి వారి

మహాశివరాత్రి బ్రహ్మోత్సవ సమాహ్వానము

తేది 18.2.2001 నుండి 24.2.2001 వరకు

నెల్లూరు పట్టణం దుర్గామిట్టలో కొలువైయున్న శ్రీరాజరాజేశ్వరి అమ్మవారి ఆలయ ప్రాంగణములో నూతనముగా నిర్మించబడిన శ్రీ మీనాక్షిసమేత శ్రీ సుందరేశ్వరస్వామివారికి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు జరుగును.

తేది 18.2.2001 ఆదివారం సా. 7.00 గం.లకు అంకురార్పణ దేవస్థానం వారి ఆధ్వర్యంలో

తేది 19.2.2001 సోమవారం ఉ. గం. 9.30 గం.లకు ధ్వజారోహణము - రాత్రి 8.00 గం.లకు పులి వాహనోత్సవము ఉభయకర్తలు : శ్రీ సన్నపరెడ్డి పెంచలరెడ్డి - శ్రీమతి పద్మావతమ్మ, సావిత్రినగర్, నెల్లూరు.

తేది 20.2.2001 మంగళవారం రాత్రి 8.00 గం.లకు రావణసేవ

ఉభయకర్తలు : శ్రీమతి & శ్రీ మేడికొండ పద్మమోహన్, శ్రీమతి & శ్రీ మేడికొండ వెంకయ్యనాయుడు, వేదాయపాళెం, నెల్లూరు

తేది 21.2.2001 బుధవారం ఉ.7.00 గం.లకు గిన్నెభిక్ష - రాత్రి 11.00 గం.లకు లింగోద్భవాభిషేకం-రాత్రి 1.00గం.కు నందిసేవ-ఉభయకర్తలు: శ్రీ ఆల్తూరి అదినారాయణరెడ్డి-శ్రీమతి సులోచనమ్మ, వేదాయపాళెం, నెల్లూరు.

తేది 22.2.2001 గురువారం సా. 7.00 గం.లకు శ్రీ స్వామివారికి కళ్యాణోత్సవము - రాత్రి 9.00 గం.లకు గజవాహన సేవ - ఉభయకర్తలు : శ్రీమతి&శ్రీ ఆల్తూరి గిరీష్‌కుమార్‌రెడ్డి, శ్రీమతి &శ్రీ ఆల్తూరి మహేష్‌కుమార్ రెడ్డి, నెల్లూరు.

తేది 23.2.2001 శుక్రవారం సాయంత్రం ధ్వజావరోహణము - రాత్రి 8.00 గం.లకు అశ్వవాహనము (పారువేట) - ఉభయకర్తలు: శ్రీమతి&శ్రీ నంబూరి మునిరత్నం నాయుడు, శ్రీమతి&శ్రీ నంబూరి బాలయ్యనాయుడు, నెల్లూరు.

తేది 24.2.2001 శనివారం - రాత్రి 8.00 గం.లకు శ్రీ స్వామివారికి ఏకాంతసేవ - ఉభయకర్తలు : శ్రీ కనుపూరు మోహన్‌రెడ్డి - శ్రీమతి లక్ష్మి, చంద్రమౌళినగర్, నెల్లూరు.

నందివాహన సేవ (నగరోత్సవం) : తేది 21.2.2001 బుధవారం మహాశివరాత్రి పర్వదినమున రాత్రి 1.00 గం.కు దివ్య ఆభరణ, విశేష పుష్పాలంకార శోభితులైన శ్రీ మీనాక్షి సమేత శ్రీ సుందరేశ్వరస్వామి వారికి వేదమంత్రోచ్చారణతో, మంగళవాయిద్యములతో, విశేష విద్యుద్దీపాలంకారములతో, తెనాలి మ్యూజికల్ బ్యాండ్‌తో, కీలుగుళ్ళములతో, తప్పెట్ల తాళములతో ఆకర్షణీయమైన బాణసంచాతో నగరోత్సవము అత్యంత వైభవముగా నిర్వహించబడును.

అన్నదానము 24.2.2001 శనివారం మధ్యాహ్నం 11.00 గంటలకు భక్తజనావళి సౌజన్యంతో దేవస్థానం వారి ఆధ్వర్యంలో నిర్వహించబడును.

19.2.2001 నుండి 24.2.2001 వరకు ప్రతిరోజూ సాయంకాలం సాంస్కృతిక కార్యక్రమములు కలవు

ప్రతినిత్యం సాయంకాలం శ్రీ స్వామివారికి పుష్పాలంకరణ

భవదీయులు

రత్నం సుందరరాజు, M.Com.
వ్యవస్థాపక, ధర్మకర్త

వద్దినేని సాయిబాబా
కార్యనిర్వహణాధికారి

వాస్తులో 'దిష్టి' నివారణ 'శక్తి'

ప్రాచీన వాస్తు కాస్త్రాల్లో `దృష్టికి' సంబంధించిన వివరణ కృషి, భృగు, కాశ్యప, విశ్వామిత్ర వాస్తు గ్రంథాల్లో కనిపిస్తుంది.

డా. బెర్నార్డ్ హర్స్‌మెన్ (ఆస్ట్రేలియా) ఈ విషయమై చేసిన పరిశోధనల సారాంశాన్ని వివరిస్తూ "భారతీయ వాస్తు కాస్త్రం, మంత్ర కాస్త్రంతో కూడుకున్న మహామాన్వితి కాస్త్రం. ఆ మంత్రాలు వాటి పరిభాష, వాటి ఉచ్చరణ, ఆవాహనాశక్తి అత్యద్భుతం" అంటాడు.

వాస్తుసంగతులు
ఆచార్య సుబ్రహ్మణ్య మహర్షి
ఫోన్: 338159

దృష్టికి వికృతి మనం వాడుతున్న దిష్టి పదం. అనాదిగా దిష్టిని గురించి నివారణా పద్ధతుల్ని అనుసరిస్తున్నారు భారతీయులు. వాత్సల్య ప్రపూరిత, కరుణార్ద్రత దృష్టి `దృష్టి' అయితే, ఈర్ష్యామత్సర పూరిత తిరస్కార యుతమైన చూపు మనిషికి ఆపద కలిగించే `దిష్టి' అవుతుంది.

సైన్సు పరంగా!

సైన్సు పరంగా కొన్ని శక్తివంతమైన కెమెరాలతో తీసినప్పుడు ఆత్మల స్వరూపం ఫోటోల్లో వచ్చింది. అలాగే జీవుల శరీరాకృతుల చుట్టూ ఆవరించి ప్రజ్వరిల్లుతున్న కాంతిపుంజాలు కూడా కనిపించాయి. మానవులు విశ్వ రహస్యాల్ని ఛేదించారని విర్రవీగడమే తప్ప "విశ్వ రహస్యాల్లో మనం తెలుసుకున్నది అవగింజంత తెలుసుకోవాల్సింది గుమ్మడికాయంత! కొన్ని కోట్ల గెలాక్సీలలో ఓ చిన్న గెలాక్సీలో ఓ చిన్న నక్షత్రమైన సూర్యుడి చుట్టూ పరిభ్రమిస్తున్న (మూడవ కక్ష్యలో) భూమి ఎంతటిది? ఏ పాటిది?! భారతీయ మంత్ర రహస్యాలు, సిక్స్త్ సెన్సు, తపశ్శక్తి, పరకాయ ప్రవేశం, అఘోరుల (కాశీ పరిసరాల్లోని `శ్రీ' ఆరాధకులు) మంత్ర శక్తులు వీటిని ఛేదించిన వారెవరు? అంతెందుకు మన చారిత్రక ప్రాంతాలలోని సప్తస్వర స్తంభాల నిర్మాణం, కోటలో శీతల గుహలు, తిరుమల అభిషేక బలం మాయం ఎలా అవుతున్నది. ఈలాంటి సాధారణాంశాలే అర్థం కావు మనకు, అయినా వాస్తును గురించి వాదించి అనవసర రాద్ధాంతాలు సృష్టిస్తున్నాం మనం.

ప్రాచీన ఘటనలు!

నిజానికి `కంటికి' అంత శక్తి వుందా? అనిపించవచ్చు. దిష్టిని నేటి ఆధునికులు తేలిగ్గా కొట్టి పారవేయనూవచ్చు. అయితే ప్రాచీన దృష్టాంతాల్ని కొన్నింటిని చూడండి. అవెలా సాధ్యమయ్యాయో చెప్పండి చూద్దాం.

* శివుడు ఫాలాక్షుడు, మహాయోగి, ఎంతటి భోళాశంకరుడో అంతటి కఠిన శిలాహృదయ సదృశుడు. తపోదీక్షలో వున్న శివుడి తపస్సుకు భగ్న కలిగించిన కృష్ణుడి కొడుకైన మన్మధుణ్ని (అనిరుద్ధుని అంశ మన్మధుడు) మూడవ నేత్రం తెరవడం ద్వారా భస్మం చేశాడు.

* దూర్వాస మహర్షి శివుణ్ని రూపంలేని వాణ్ణిగా చేసి, బ్రహ్మకు పూజలే లేకుండా చేశాడు కోపదృష్టితో.

* తనపై రెట్టి వేసిన కొంగను తీక్షణంగా చూసి మరణించేలా చేశాడు విశ్వామిత్రుడు.

* బనగానపల్లి నవాబు, తన సలాం, చూపుల మహత్యమేమిటో చూపించి వీరబ్రహ్మేంద్రస్వామి `రాతిగుండు'ను శకలాలు గావించాడు. ఇట్లా ఎన్నయినా చెప్పుకోవచ్చు. వీటిని `దృష్టి' సారించడం అంటారు. కరుణాంతరంగ ఆశీఃపూర్వక దృష్టి మంచి చేస్తే, కొందరు మానవుల ఈర్ష్యాసూయల దృష్టి మానవులకూ, గ్రహాలకు చెడును కలిగిస్తాయి. మానవుల కంటి చూపుశక్తిని గురించి మనం వింటూనే వుంటాం. దిష్టి తగిలిన మనుషులు రోగగ్రస్తులైతే, గృహాలు శిథిలావస్థలు అయి - అభివృద్ధి చెందవు.

ఒక్క మాటలో చెప్పాలంటే చూపును స్థిరీకరిస్తే (కేంద్రీకరిస్తే) రాళ్లు పగలడం, వస్తువులు బరగడం ఆధునిక యుగంలో కూడా సాధ్యమే.

ప్రాచీనుల పద్ధతి!

కొత్తగా నిర్మించిన ఇళ్లపై ప్రాచీన కాలం నుంచి కూడా దిష్టి బొమ్మల్ని అమర్చడం మనం చూస్తున్నాం. వ్యవసాయ క్షేత్రాల్లో కూడా `దిష్టి' కుండలు పెట్టడం మనకు కొత్తేమీ కాదు.

ప్రాచీన కాస్త్రాల్లో చెప్పిన దేమంటే మానవుల చూపులను ఇళ్లపై నుండి మళ్లించే మార్గాలే `దిష్టి బొమ్మల' ప్రతిష్టాపన. అయితే దిష్టి బొమ్మల ప్రతిష్ట కొంత వరకూ మేలు చేసినప్పటికీ వాస్తు యంత్ర ప్రతిష్ట ఇళ్లను మరింతగా మేలు చేస్తుంది.

విశ్లేషణలు!

వాస్తులో వీధి చూపులు మంచి చేసినట్లే వీధిపోటు చెడు చేస్తాయి. అట్లాగే సత్పురుషుల దృష్టి మంచి చేస్తే, దుష్టుల `దిష్టి' చెడుచేస్తుంది. అందువల్ల ఆయా పొట్లననుసరించి, దిక్కులను బట్టి యంత్రాలు అమర్చాలి.

* తూర్పు ఉత్తర గృహాలకు ఆగ్నేయం, ఉత్తర వాయువ్యం వీధిపోట్లు వున్నట్లయితే ఇంటిపై దిష్టి బొమ్మనమర్చి సింహ ద్వారానికి పైభాగంలో ఆంజనేయ, కాలభైరవ యంత్రాల్ని ప్రతిష్టించుకోవాలి.

* పశ్చిమ, దక్షిణ గృహాలకు పశ్చిమ నైరుతి, దక్షిణ నైరుతి వీధిపోట్లు వున్నట్లయితే ఇంటిపై పిట్టగోడపై దిష్టి బొమ్మ వుంచి సుబ్రహ్మణ్య, శక్తి యంత్రాలు ప్రతిష్టించుకోవాలి. ఏ దిక్కులోనూ వీధిపోట్లు లేనప్పుడు తూర్పు, ఉత్తర గృహాలకు వినాయక విగ్రహాలు, పశ్చిమ దక్షిణ గృహాలకు కాలభైరవ, శక్తి యంత్రాలు అమర్చుకోవాలి. దిష్టిబొమ్మలు మానవుల దృష్టిని ఆకర్షించి, ఇంటి `దిష్టి'ని నివారిస్తే యంత్రాలు `తాంత్రిక శక్తుల' విన్యాసాల్ని ఆటకట్టిస్తాయి. పంచాక్షరి, గాయత్రి మంత్రాల్ని ఏ విధంగా నమ్ముతున్నాయో, యంత్రలిఖిత మంత్రాల్ని కూడా నమ్మాలి. అవి శాస్త్ర నిరూపితాలు. *



నెల్లూరు మాచవోలు సత్యనారాయణ కుమారుడు రఘుబాబు, సునందల వివాహం ఈ నెల 4 తేది నెల్లూరులో జరిగింది.

దోచింది
5వ పేజీ కొరవ

ప్రారంభోత్సవాలలో మంత్రి దేవేంద్ర గౌడ్, ఇళ్లమంత్రి ఆదాల ప్రభాకరరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలకు గురైన వారికి సత్వరమే చికిత్స చేసేందుకు కూడా ఇది దోహద పడుతుందన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడేందుకు పలు మార్పులు తీసుకొచ్చామని అందులో ముఖ్యంగా మైత్రీ సంఘాల ఏర్పాటు, ఫిర్యాదుల స్వీకరణ విభాగాలు ప్రతి పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేశామన్నారు. జైళ్లలో మౌలిక సదుపాయాలు మెరుగు పరచి నేరస్తులలో సామాజిక మార్పును తీసుకొచ్చేందుకు వీలుగా ప్రిజన్స్ డెవలప్‌మెంట్ బోర్డును ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. దీనికి సంబంధించిన బిల్లును రానున్న అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశ పెట్టనున్నట్లు తెలిపారు.

కావలి, జలదంకి, కొండాపురం మండల కేంద్రాలలో 3కోట్ల 25లక్షల రూపాయల విలువ చేసే పనులకు మంత్రులు ప్రారంభోత్సవం చేశారు. ఇందులో 2కోట్ల 50లక్షల రూపాయలతో



గుజరాత్ భూకంప బాధితులకు అల్లూరు ఆర్.కె.కె. కాలేజి విద్యార్థులు సేకరించిన నిధులను ఇళ్లమంత్రి ఆదాల ప్రభాకరరెడ్డికి అందజేస్తున్న దృశ్యం. పోటోలో లెక్చరర్ రాజశేఖర్, టీచర్లు రామయ్య, రాజేశ్వరరావు, చంద్రశేఖర్, కరస్పాండెంట్ సీతారామిరెడ్డి, మస్తానిరెడ్డి, ప్రిన్సిపాల్ రత్నం, వెంకటేశ్వర్లు వున్నారు.

నిర్మించిన పాడీ మంజిల్ భవనం, 12లక్షల రూపాయలతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనాలున్నాయి.

ఇళ్లమంత్రి ఆదాల ప్రభాకరరెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో రోడ్లను 17 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేసేందుకు నిధులు మంజూరయ్యాయన్నారు. ఎమ్మెల్యేలు వంటేరు వేణుగోపాలరెడ్డి, విజయరామిరెడ్డి, జాయింట్ కలెక్టర్ రావత్, డిఐజి మాలకొండయ్య, ఎస్పీ కె. శ్రీనివాసులురెడ్డి ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. నియోజకవర్గంలో కార్యక్రమాలన్నీ ఎమ్మెల్యే వేణుగోపాలరెడ్డి పెద్ద ఎత్తున ఏర్పాటు చేశారు.

రిక్తహస్తం
5వ పేజీ కొరవ

కొనుగోలు చేయడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. 12తేది కొత్తగా సివిల్ సప్లయిస్ శాఖ తెరచిన అల్లూరు కొనుగోలు కేంద్రానికి ఇప్పటి వరకు 30 మంది రైతులు ధాన్యం అమ్ముకోను రాగా, ఒక్కరి వద్ద సిబ్బంది వీటిని తీసుకోలేదు. 15తేది అల్లూరు వెళ్లిన కలెక్టర్, ఆయన శ్రీమతి సివిల్ సప్లయిస్ అధికారిణి సునీతను సైతం రైతులు ఈ విషయమై నిలదీశారు. ఈ వ్యవహారంలో రైతులకు జిల్లా అధికారులిద్దరూ సమాధానం చెప్పలేక పోయారు.

12తేది కలెక్టరేట్‌లోని గోల్డన్ జూబ్లీ హాల్‌లో కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఎఫ్‌సిఐ, వేర్ హౌసింగ్, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ అధికారులు రైసు మిల్లర్లతో సమావేశం జరిపి ధాన్యాన్ని విరివిగా కొనుగోలు చేయమని కోరారు. కాని ఈ అధికారులందరూ గోడౌన్లు ఖాళీ లేవని, తరలింపు ప్రయత్నాలు మొదలు పెడతామన్నారే తప్ప గట్టి హామీ ఇవ్వలేదు. ఈ విషయాలన్నింటిని పరిశీలిస్తే జిల్లాలో ధాన్యానికి ఇప్పట్లో కనీస మద్దతు ధర లభించడం అసాధ్యమనిపిస్తుంది. అధికారులు ముందు చూపు లేకపోవడం వల్ల ఇక్కడి గోడౌన్లు ఖాళీ కాకుండా పోయాయి. కొత్త సరకు కొనే అవకాశాలు మృగ్యమయ్యాయి. ప్రజాప్రతినిధులు ప్రకటనలకే పరిమితం కాకుండా ఏదైన నిర్ణయం తీసుకోకుంటే పండిన ధాన్యం అమ్ముకోను రైతులు పడేపాట్లు వర్ణనాతీతంగా వుంటాయి.

గుజరాత్ బాధితులకు అల్లూరు కాలేజి విరాళం

గుజరాత్ భూకంప బాధితులకు అల్లూరు రామకృష్ణా జూనియర్ కాలేజి విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది సేకరించిన మొత్తం 51,716 రూపాయలు 9తేది ఇళ్లమంత్రి ఆదాల ప్రభాకరరెడ్డికి అందించారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కాలేజి ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు, జూనియర్ కాలేజి ప్రిన్సిపల్ మరుపూరు రత్నం, ఉన్నత పాఠశాల ఇన్‌ఛార్జ్ కృష్ణారెడ్డి, విద్యార్థుల తరపున ఎల్.శివప్రియ, సుష్మ, బిందు, మౌళిక, మనీష్ కుమార్, కృష్ణప్రసాద్ పాల్గొన్నారు. విరాళాన్ని మంత్రికే అందివ్వాలని పట్టుపట్టిన కరస్పాండెంట్ అల్లంపాటి సీతారామిరెడ్డి ఆయనకు అందించి సంతృప్తి చెందారు.

బ్రాందీ షాపును మూయించిన సంఘం

తోటపల్లిగూడూరు మండలం కొడూరు పంచాయతి చెన్నపల్లిపాళెం గ్రామంలోని మైత్రీ సంఘ సభ్యులు, విద్యార్థులు, మూకుమ్మడిగా వెళ్లి తమ గ్రామంలోని బ్రాందీ షాపును మూయించారు. ఈ బ్రాందీ షాపు గ్రామంలో పలు సమస్యలు సృష్టిస్తుందని గతంలో గ్రామస్తులు ఎస్పీ శ్రీనివాసరెడ్డి చెప్పగా, ఆయన ఆ షాపు యజమానికి ఈ విషయం చెప్పారు. అయితే షాపు యజమాని దాదాగిరి ప్రదర్శించను ప్రయత్నించగా గ్రామస్తులు తగిన బుద్ధి చెప్పారు. బ్రాందీ షాపును ఉత్తరోత్తర తమ గ్రామంలో అనుమతించేది లేదని గ్రామస్తులు తేల్చి చెప్పేశారు. ఈ మంచి పనితో పాటు గ్రామ మైత్రీ సంఘ సభ్యుల ఆధ్వర్యంలో గుజరాత్ భూకంప బాధితులకు 10వేల విరాళాన్ని సేకరించి ఎస్పీకి అందించారు.

ఎంఇఓల సంఘం

తమపై ఒక టీచర్ దౌర్జన్యం చేసేసరికి తమకు ఒక సంఘం వుండాలన్న ఆలోచన ఎంఇఓలకు వచ్చినట్లుంది. 13తేది నెల్లూరులోని నేతాజి పైలట్ స్కూల్‌లో సమావేశమై కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు. అధ్యక్షునిగా కోటపనాయుడు; ఉపాధ్యక్షునిగా జి.శ్రీరాములు; కార్యదర్శిగా మనోహర్; కోశాధికారిగా శ్రీధర్‌రావు; సంయుక్త కార్యదర్శిగా సిఎస్వీ రమణప్రసాద్‌లను ఎన్నుకొన్నారు. అల్లూరు ఎంఇఓ మరణానికి సంతాపం వ్యక్తం చేస్తూ నెల్లూరు రూరల్ మండల ఎంఇఓపై దౌర్జన్యం చేసిన ఉపాధ్యాయుడు పెంచలరావుపై చర్య తీసుకోవాలని తీర్మానించారు.

* * *

స్వయంపాకంలో భలే వంటలే!

ఎప్పుడైనా రిలాక్స్ అవ్వాలనిపించి నప్పుడు కమల్‌హాసన్ వంటగా అరోజంతా ఇంట్లోనే వుండి, భార్యా పిల్లలకు తన చేతులతో తనే స్వయంగా వంట చేసి వడ్డిస్తాడట. రిలాక్స్ అవ్వాలనిపించి నప్పుడల్లా సారిక కోసం ఏదైనా చేయాలనిపిస్తుంది. వెంటనే కిచెన్‌లోకి వెళ్లి వంట వాడి అవతారం ఎత్తుతాను. సారిక ఇష్టపడే వంటకాలను తయారు చేస్తాను. నాకు సహాయం చేయడానికి నా పిల్లలూ వస్తారు. ముగ్గురు కలసి రుచికరమైన వంటను తయారు చేసేస్తాం. సారిక మాత్రం సంతోషంగా నేను ఏం చేస్తే అది ఆహా... చాలా బావుందండి అని పొగిడేస్తూ తరగించేస్తుంది. భార్య మెప్పు తప్ప మొగుడికి అంతకన్నా ఏం కావాలం టున్నాడు కమల్.

పుస్తక పఠనమే బెస్ట్


షాట్‌గ్యాప్స్‌లో పలువురు నటీమణులు ఏదో ఒక పనిలో నిమగ్నమవుతారు. హీరోయిన్ మీనా మాత్రం పుస్తకాలు చదువుతూ కాలం వెళ్లదీస్తుంది. నాను ఇంగ్లీషు నవల్స్ చదవడమంటే ఇష్టం. ముఖ్యంగా రాబిన్‌కుక్ నవలలంటే మరీ ఇష్టపడతాను. ఈ నవలల్లో నాకిష్టమైనవి మెడికల్ థ్రిల్లర్స్. నవలను షాట్ గ్యాప్‌లో చదవడం వెనుక

కమల్ పాట

ఆంతర్యం లేకపోలేదు. ఖాళీగా వుంటే ఎవరో ఒకరితో అనవసరమైన బాతాఖానీ కొట్టాల్సివస్తుంది. అది అనవసరమైన వాదనలకు దారితీస్తుంది. ఆ వాదనలో మనమే గెలవడానికి ప్రయత్నిస్తాం. ఓడిపోతే అహం దెబ్బ తింటుంది. దీనివల్ల మరొకరికి విరోధులవుతాం. మరి ఈ గొడవలన్నీ ఎందుకనీ, నన్నెవరూ డిస్టర్బ్ చేయకూడదని హ్యాపీగా నవల్స్ చదువుతూ కూర్చుంటానంది మీనా. దీన్ని బట్టి మీనా గడసరి తనాన్ని అంచనా వేయవచ్చు.

ఏదీ శాశ్వతం కాదు

హీరోయిన్ రాణీముఖర్జీ ఇంటి మీద ఈ మధ్యే ఇన్‌కం టాక్స్ అధికారుల దాడులు జరిపారు. వాళ్లు వెళ్తూ వెళ్తూ ఆమె ఇంట్లోంచి బోలెడన్ని వజ్రాలను తీసుకెళ్లారు. వాటి లిస్టు ఒకటి రాసి ఆమెకు అందించారు. ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ 'చూడండి డైమండ్స్ ఆర్ ఫరెవర్' అంటారు. అంటే అవి శాశ్వతమని కదా అర్థం. కానీ అవి అశాశ్వతమేనని ఇన్‌కం టాక్స్ వాళ్లు ప్రూవ్‌చేసి మరీ వెళ్లారు. మిగిలేది డైమండ్స్ కాదు, కేవలం వాటి జ్ఞాపకాలు మాత్రమే అంటోంది రాణీముఖర్జీ వేదాంతధోరణిలో.



కొండవీటి సింహాసనం చిత్రంలో దాసరి నారాయణరావు

రజనీ భూకంప విరాళం 25లక్షలు

గుజరాత్ భూకంప బాధితులకు తమిళచిత్ర సీమ పెద్ద ఎత్తున విరాళాలు ప్రకటించింది. రజనీకాంత్ పాతిక లక్షలు, విజయకాంత్ ఇరవై లక్షలు, కమల్‌హాసన్ పదిహేను లక్షలు, శరత్‌కుమార్ పది లక్షలు, దేవయాని రంభ, సిమ్రాన్, రమ్యకృష్ణ, రోజా, రాధిక, జ్యోతిక తలా ఐదు లక్షల విరాళం ప్రకటించారు. నెపోలియన్, ప్రభు, విజయ్, ప్రభుదేవా, అజిత్, సత్యరాజ్ ఐదేసి లక్షల రూపాయల విరాళం ప్రకటించారు.

పోగొట్టుకున్న చోట వెతుక్కోవాలి!

అక్షయ్‌కుమార్ - ట్వింకిల్‌ఖన్నాల నిశ్చితార్థం, రాజేష్‌ఖన్నా - డింపుల్ కపాడియాల నిశ్చితార్థం జరిగిన చోటే జరిగింది. డింపుల్ - రాజేష్‌ఖన్నాల పెళ్లయిన కొన్నాళ్లకే విడిపోయారు. ఖచ్చితంగా అలా తల్లితండ్రులకు అచ్చిరాని చోటే కావాలని మరీ ట్వింకిల్

హైదరాబాదు సినిమా వార్తలు

ఖన్నా వివాహ జీవితంలోకి ప్రవేశించటం ఏమిటంటున్నారు. కాని ట్వింకిల్ మాత్రం తనతల్లి తండ్రుల బంధం విడిపోయిన చోటే, తమ బంధం పటిష్టంగా నిలబడుతుందని ధంకా భజాయించి చెబుతుంది.

డబ్బుకన్నా విజయం ముఖ్యం

డబ్బు కన్నా తనెక్కువగా సక్సెస్‌ను ప్రేమిస్తానంటున్నాడు స్వయంవరం, చిరునవ్వుతో ఫేం హీరో వేణు. తాను ఏ రోజూ డబ్బుకు ప్రాధాన్యత తవ్వలేదంటున్నాడు. ఈ పని చేస్తే నాకు ఎంత లాభమొస్తుంది? అనే ఆలోచన నాకు రాదు. ఈ పనిచేస్తే నేను సక్సెస్ అవుతానా? లేదా? అనేదే నాకు ముందుగా వచ్చే ఆలోచన. నేనిలా ఆలోచించడానికి చిన్న కారణం వుంది.

కొరవ 11వ పేజీలో

మనిషి ఇక్కడ! మనసెక్కడో?

హిందీ చలన చిత్ర రంగంలో ప్రస్తుతం నెంబర్ వన్ హీరోయిన్ ఐశ్వర్యారాయ్ ఈ మధ్య బాగా కలత చెందినట్లు అనిపిస్తుంది. సల్మాన్ ఖాన్‌తో వికటించిన ప్రేమ వ్యవహారమే దీనికి

ఐశ్వర్యకు ప్రేమాలాపన

కారణమని చెబుతున్నారు. ఆమె ఆలోచనలు ఎక్కడో వుంటున్నాయని బాలీవుడ్‌లో సినీజీవులు చెవులు కొరుక్కొంటున్నారు. సూపర్‌హిట్ చిత్రాల దర్శకుడు ఇంద్రకుమార్ ఇటీవల ఐశ్వర్యరాయ్‌కు ఒక కథ చెప్పారట. వారం తర్వాత ఫోన్ చేస్తే, ఆమె ఆ కథ మళ్లీ చెప్పమని కోరిందట. ఇంద్రకుమార్ ఓపిగ్గా మళ్లీ ఈ కథ చెప్పాడు. ఆ తర్వాత బయటకొచ్చి ఆ చిత్రంలోంచి ఆమెను తీసేసినట్లు స్పష్టం చేశాడు. నేను రెండు సార్లు ఆ సినిమా కథ చెప్పాను. రెండుసార్లు ఆమె ఏదో ఆలోచనలో మునిగి వుందే తప్ప కథ మీద దృష్టే నిలపలేదు. ఇప్పుడే ఇలా వుంటే ఇంక రేపు నా గతి ఎవరెరుక? అందుకే ఆమెను డ్రాప్ చేసి కరిష్మాను ఎంచుకొన్నట్లు చెప్పాడు. అదుపులో లేని ఆలోచనలు ఐశ్వర్యను ఎక్కడకు తీసుకెళ్తాయో?

మా ఆయన సుందరయ్య! చూడొచ్చయ్యా!!

"మా ఆయన సుందరయ్య" చిత్రాన్ని కె.చంద్రశేఖర్, ఎ.ఎ. ఆర్ట్స్ పతాకంపై హరిబాబు దర్శకత్వంలో నిర్మించాడు. పోసానికృష్ణమురళి కథ, మాటలు, స్క్రీన్‌ప్లే వ్రాశాడు. ఇది కుటుంబ కథా చిత్రం. సుందరయ్య పాత్ర చాలా ముఖ్యమైంది. కుటుంబ భారాన్నంతా మోస్తూ, కుటుంబ సంక్షేమానికి ప్రాణాన్ని కూడా త్యాగం చెయ్యగల పాత్ర. సుందరయ్య ఒక మానవతా రూపం, చైతన్య వాదం, ఆదర్శ నినాదం, మంచికి అతని మనసు చాలా సుందరం. చెడుకు ఆ మనిషి ఒక ఉగ్రరూపం. ఈ పాత్రను శ్రీహరి పోషించాడు. విలన్‌గా చలామణి అవుతూ హీరోగా రూపాంతరం చెందిన తర్వాత శ్రీహరి యాక్షన్ ప్రధానంగాగల హీరో పాత్రలను చేపట్టి విలన్ల దుమ్ము దులిపేశాడు. ఇప్పుడు సుందరయ్య పాత్ర అందుకు భిన్నమైంది. ఇందులో రెండు షేడింగులున్నా వాటికి ప్రాధాన్యత లేదు. రౌడీలను, గూండాలను, దాదాలను ఒక్కోచేత్తో పది మందిని చితకబాదే షేడింగులు కావివి. కుటుంబంలోని దుర్మార్గులకు కాయకల్ప చేసే షేడింగులు మాత్రమే. షేడింగులకు కాకుండా నటనకు ప్రాముఖ్యం వున్న విన్నమైన పాత్ర ఇది. ఈ పాత్రను శ్రీహరి గొప్పగా పోషించాడు. మానవతా విలువలను, మానవ సంబంధాలను, కుటుంబ సభ్యుల సంక్షేమం కోరే త్యాగాలను, కుటుంబ సంక్షేమాన్ని కూలదొయ్యాలనే దుష్టశక్తులను ఎదిరించే ఆగ్రహాన్ని, ఆప్తుల నుంచి ఎదురయ్యే అవసరమైన

చిత్రసమీక్ష

సిద్ధలూరు గోపాలరావు

నిందలను, వ్యతిరేకతను సహించే నిగ్రహాన్ని, ఇలా వివిధ కోణాల నుంచి సుందరయ్య పాత్రను ఉదాత్తపు జీవంపోశాడు శ్రీహరి.

సుందరయ్యది మధ్య రకం కుటుంబం. అతనికి అన్న, తమ్ముడు, చెల్లి వున్నారు. అతను అన్ని విధాలా సమర్థుడుగా వుండటం వల్ల అతని తల్లి చనిపోతూ కుటుంబ బాధ్యతను అతనికి అప్పగిస్తుంది. అతను ఒక బ్యాంకులో అటెండరుగా పనిచేస్తూ అందరీ అభిమానాన్ని సంపాదిస్తాడు. కుటుంబ క్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తుంటాడు. అతంటి వ్యక్తిత్వం గల అతన్ని అపార్థం చేసుకొని మోసగించ ప్రయత్నిస్తారు. అతని మేనమామ కూతురు శిరీష (దీప్తి) అతన్ని ప్రేమించి పెళ్లి చేసుకుంటుంది. పెళ్లయిన తర్వాత శిరీష అతని కుటుంబ సభ్యుల నిజరూపాలను గురించి హెచ్చరిస్తుంది. జాగ్రత్తపడమని సూచిస్తుంది. అతను తన కుటుంబం కోసం పడుతున్న శ్రమకు తగిన గుర్తింపు లేదని తెలిసీ తన అన్న, తమ్ముడు, చెల్లి క్షేమం కోరి అన్నీ నిగ్రహంతో సహిస్తాడు.

సుందరయ్య అన్న (ఆహుతి ప్రసాద్), భార్య చేతిలో కీలుబొమ్మ, భార్యాభర్తలిద్దరూ సాఫ్ట్‌వేర్ కంపెనీ నడుపుతూ లాభాలు పొందుతూ కూడా సుందరయ్య సంపాదన కోసం తాపత్రయపడతారు, పీడిస్తారు. సుందరయ్య తమ్ముడు (బ్రహ్మాజీ) తాను ప్రేమించిన అమ్మాయిని పెళ్లి చేసుకోవడం కోసం

కొరవ 11వ పేజీలో

చలి, చలి వెచ్చని చలి

తనకు చలికాలమంటే చాలా ఇష్టమంటుంది రంభ. చలికాలంలో తెల్లవారు ఝామున బాగా చలిగా వున్న రోజులంటే నాకు మరీ ఇష్టం. ఆ సమయంలో నిద్రమత్తు విడివడుతున్నప్పుడు మంచమ్మీద రగ్గు కప్పుకొని, దాని నులివెచ్చని కౌగిలిలో అటూ ఇటూ దొర్లుతూ పొందే వెచ్చదనంలోని అనుభూతి అద్భుతంగా అనిపిస్తుంది. ప్రతి సంవత్సరం చలికాలంలో ఈ అనుభూతిని ఆస్వాదించడం నాకు ఎంతో గొప్పగా వుంటుంది. ఇదే కాకుండా మిగిలిన అన్ని కాలాల్లోను ఒక్కో ప్రతికూల అంశం కనపడుతుంది. ఒక్క చలి తప్ప చలికాలంలో మరే ప్రతికూలత కనపడదంది. రోజంతా మనసును ఆహ్లాదపర్చే వాతావరణం చలికాలంలోనే కనపడుతుంది. మనదేశంలోనే చలికాలం ఆహ్లాదంగా వుంటుంది. విదేశాల్లో ఈకాలం తనకు అంతగా నచ్చదంది రంభ.

కళాకారులారా కదలిరండి కళాపోషకులారా ప్రోత్సహించండి

లయ కళానిలయం

15/810, జేమ్స్‌గార్డన్, నెల్లూరు-2, ఫోన్: 316143

ద్వితీయ కార్యక్రమం

20.2.2001 తేది సాయంత్రం 5 గంటలకు టౌన్‌హాల్‌లో

హాస్యనాటిక మేడమ్ క్లీన్ అండ్ గ్రీనమ్మ

మిమిక్రీలు, డాన్సులు, ఫ్లిమ్స్ ఇతర ప్రత్యేక కార్యక్రమాలు జరుగుతాయి.

అందరూ ఆహ్వానితులే

మీ రాకను మనసారా కోరుకొనే

చంద్రశేఖర్ మండే డైరెక్టర్ | కళాసాగర్. బి. కల్చరల్ డైరెక్టర్ | విజయకుమార్. జి. ప్రాజెక్ట్ డైరెక్టర్

అభినందనలతో - సిద్ధజీవయోగం & ఆక్షా హెల్త్‌కేర్

వారఫలాలు

17-2-2001 తేది నుండి 23-2-2001 తేది వరకు వృషభంలో గురు, శనులు; మిధునంలో రాహువు; వృశ్చికంలో కుజుడు; ధనుస్సులో కేతువు; మకరంలో వక్ర బుధుడు; కుంభంలో రవి; మీనంలో శుక్రుడు; వృశ్చిక, ధనుర్మకర, కుంభాలలో చంద్రుడు.

మేషం
(అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం)

కుటుంబ బాధ్యతలు, ఉద్యోగ బాధ్యతలు పెరుగుతాయి. అధికారుల ఆదరణ బాగుంటుంది. వ్యవసాయం బాధాకరంగా ఉంటుంది. వృత్తి, వ్యాపారాలలో ఆదాయం సంతృప్తికరంగా ఉన్నా ఖర్చులు కూడా పెరుగుతాయి. సన్నిహితులను గమనించుకొని జాగ్రత్త పడాలి. సమస్యలు మెల్లగా సర్దుకుంటాయి. ఆరోగ్యం మాత్రం లోపమే. కుటుంబ సభ్యుల అనారోగ్య బాధలుంటాయి. రాజకీయంగా మంచి పలుకుబడి ఉంటుంది.

వృషభం
(కృత్తిక2,3,4పాదాలు, రోహిణి, మృగశిర 1,2 పాదాలు)

ఆదాయం బాగుండి వృత్తి, వ్యాపారాలలో పెరుగుదల ఉంటుంది. పలుకుబడి, సహచరుల సహకారం బాగుంటుంది. ఉద్యోగంలో బాధ్యతలు పెరుగుతాయి. అవసర ఖర్చులు కొన్ని వుంటాయి. అధికార, అనధికారుల సహకారం, తోడ్పాటు బాగుంటుంది. అనుకున్న పనులు మెల్లగా సాగుతాయి. శుభకార్యాలలో పాల్గొనడం, కొత్త పరిచయాలుంటాయి. రావలసిన బాకీలు కొంత వరకు వస్తాయి.

మిధునం
(మృగశిర3,4పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1,2,3 పాదాలు)

వాణిజ్యపరంగా ఆదాయం పెరుగుదల ఉన్నను, ఖర్చులు కూడా తప్పవు. అనుకున్న పనులు నెమ్మదిగా సాగుతాయి. కుటుంబ సభ్యులకు, మీకు ఆరోగ్యం సరిగా ఉండదు. ఉద్యోగ బాధ్యతలు, కుటుంబ బాధ్యతలు పెరుగుతాయి. అధికారుల వత్తిడి పెరిగి ఉద్యోగ బరువు బాధ్యతలు ఎక్కువ కాగలవు.

కర్కాటకం
(పునర్వసు 4 పాదం, పుష్య, ఆశ్రేషలు)

పనులు పలుకుబడితో జరుగుతాయి. వృత్తి, వ్యాపార రంగాలలో ఆదాయం పెరుగుతుంది. కుటుంబ సౌఖ్యం బాగుంటుంది. ముఖ్య బంధువులకు ఆరోగ్య లోపం వంటివి ఉంటాయి. కోపతాపాలు ఆవేశాలు ఎక్కువ కాగలవు. ఉద్యోగ నిర్వహణలో గుర్తింపు, గౌరవాలు బాగుంటాయి. వస్తు, వాహన క్రయవిక్రయాలలో ఆలస్యం కావచ్చును. విద్యా ప్రగతి బాగుంటుంది.

సింహం
(మఖ; పుబ్బ; ఉత్తర 1వ పాదం)

వాణిజ్యవేత్తలకు నిరుత్సాహం ఉంటుంది. భూములు, వ్యవసాయంపై కూడా నష్టపడతారు. ఉద్యోగ వర్గాలకు ఆదాయం బాగుంటుంది. అధికారుల ప్రోత్సాహం కూడా బాగుంటుంది. ఏదో ఒక విధమైన ఖర్చులు పైనబడగలవు. పనులు సొంతవిగాని, ఉద్యోగపరమైనవి గాని చురుకుగా సాగుతాయి. కుటుంబంలో విభేదాలు కనపడి సర్దుకుంటాయి. విద్యార్థులు అభివృద్ధిని సాధిస్తారు. సత్కర్మలలో పాల్గొంటారు. బంధుమిత్రుల రాకపోకలు, ఎదురుచూచే అవకాశాలు వెనుకబడటం, బంధువుల అనారోగ్య వార్తలు వినడం జరుగుతుంది. ఆర్థిక చిక్కులలో పడతారు

కన్య
(ఉత్తర2,3,4పాదాలు; హస్త;చిత్త1,2పాదాలు)

సహచరులతో, ప్రజలతో, కుటుంబ సభ్యులతో తగాదాలు రాగలవు. అనవసర ఖర్చులుంటాయి. ఆర్థికపరమైన ప్రయోజనాలు రాక చిక్కులలో పడతారు. కొన్ని కొన్ని అనవసర ఖర్చులు తప్పవు. పనులు సొంతవి అనుకూలంగా జరిగినా, ఖర్చులందుకై చేయక తప్పదు.

పంచాంగం

పండుగలు

తేది 21 బుధవారం మహాశివరాత్రి

ముహూర్తాలు

తేది 18 ఆదివారం ఉదయం 8.00 గంటలకు మీనలగ్నాన వ్యాపార, ఉపనయన, వివాహాది కార్యాలకు సుముహూర్తములున్నాయి. శంకుస్థాపన, గృహ ప్రవేశాలకు సుముహూర్తాలు లేవు.

ఫిబ్రవరి తిథులు

మాఘ బహుళ

తేది 17శని దశమి రా3.20గం.వ
తేది 18ఆది ఏకాదశి రా4.45గం.వ
తేది 19 సోమ ద్వాదశి పూర్తిగ
తేది20మంగళ ద్వాదశి ఉ6.45గం.వ
తేది21బుధ త్రయోదశి ఉ8.45గం.వ
తేది22బేస్త చతుర్దశి ఉ10.55గం.వ
తేది23శుక్ర అమావాస్య ప1.00గం.వ

స్వయంపాకుల శ్రీనివాసులు, ఎం.ఏ.

తుల
(చిత్ర 3,4పాదాలు, స్వాతి,విశాఖ1,2,3పాదాలు)

ఆదాయం రాబడి విషయంలో కష్టపడతారు. వాణిజ్య వర్గాలకు మాత్రం కొంత మేలుగా ఉంటుంది. అనుకున్న పనులు నెరవేరవు. బంధుమిత్రుల సహాయం తీసికొనక తప్పదు. రావలసిన బాకీలు, ఇవ్వవలసిన అప్పుల విషయాలు నిదానం కాగలవు. రాజకీయవర్గాలకు పలుకుబడి పెత్తనం పెరుగుతుంది. కళా, సాహిత్య కార్యాలలో పాల్గొంటారు.

వృశ్చికం
(విశాఖ 4 పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

ఆర్థిక పరిస్థితి, వృత్తి, వ్యాపారాలలో పెరుగుదల కనపడుతుంది. కుటుంబంలో కొద్దిపాటి భేదాభిప్రాయాలుండి సర్దుకుంటాయి. ఆర్థిక లావాదేవీలు కుదుర్చుకుంటారు. ముఖ్యబంధువులకు ఆరోగ్యం కొద్దిగా లోపించవచ్చును. అధికారవర్గంతో మంచి సంబంధాలుండి పనులు చక్కగా జరుపుకొంటారు. ఉద్యోగులకు బాధ్యతలు పెరుగుతాయి.

ధనుస్సు
(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1పాదం)

ఆరోగ్య లోపం కొద్దిగా బాధిస్తుంది. వారం ప్రారంభంలో ఖర్చులు ఎక్కువగా వుండి, ఆర్థిక ఇబ్బందులు కలుగుతాయి. కుటుంబ సభ్యుల సహకారంతో చిన్న చిన్న సమస్యలు సర్దుబాటు కాగలవు. ఆస్తి సంబంధిత తగాదాలు బంధువులతో వచ్చే అవకాశాలున్నాయి. ఉద్యోగపరంగా చిన్న చిన్న గొడవలు రావచ్చును. అధికారవర్గాలు మిమ్మల్ని ఇబ్బంది పెట్టవచ్చును. శుభకార్యాలలో పాల్గొంటారు.

మకరం
(ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు, శ్రవణ, ధనిష్ఠ 1,2 పాదాలు)

ఆర్థిక పరిస్థితి బాగుండి, ఆర్థిక లావాదేవీలకు అవకాశాలు లభిస్తాయి. వాణిజ్య వర్గాలకు ఆదాయం పెరుగుతుంది. రావలసిన బాకీలు కొంత వరకు అందుతాయి. బంధుముఖ్యులకు ఆరోగ్యం బాగుండదు. అనుకోని ప్రయాణాలు, సన్నిహితులకు సహాయపడటం జరుగుతుంది. విద్యాప్రగతి బాగుంటుంది. రాజకీయ వర్గాలకు పురోగతి ఉంటుంది. శుభకార్య ప్రయత్నాలకు ఆటంకాలుంటాయి. దైవ కార్యాలలో పాల్గొంటారు. ముఖ్య అనుకూల వార్తలు మిత్రుల ద్వారా వింటారు.

కుంభం
(ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిష, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు)

ఆర్థికంగా కొన్ని లోటుపాట్లుండి నష్టపడతారు. బంధువుల వల్ల సన్నిహితుల వల్ల డబ్బు నష్టంగాని, కార్యాటంకాలుగాని కలువగచ్చును. తొందరపాటు వల్ల పని చెరుపు జరుగుతుంది. కుటుంబ సౌఖ్యం బాగుంటుంది. విద్యాప్రగతి బాగుంటుంది. రాజకీయ వర్గాలకు ఆటంకాలు, శత్రువుల వల్ల చిక్కులు కలవచ్చును.

మీనం
(పూర్వాభాద్ర 4పాదం, ఉత్తరాభాద్ర, రేవతి)

ఆర్థికపరిస్థితి సామాన్యంగా ఉంటుంది. ఖర్చులు కూడా అనుకోనివి పైనబడతాయి. ఆరోగ్యం సరిగా ఉండదు. బాధ్యతల నిర్వహణలో గుర్తింపు, అధికారుల సహకారం పొందుతారు. రాజకీయ వర్గాల వారు ఎదురు సమస్యల నెదుర్కొనవలసి వుంటుంది. కుటుంబ సౌఖ్యం బాగుంటుంది. అనుకున్న పనులు నిదానంగా జరుగుతాయి.

జనవాణి

3వ పేజీ కొరవ

ఉన్నతాధికారి వచ్చినా రైల్వే లోకోషెడ్, భవనాలు, ఆస్తులకు సంబంధించి వివిధ పత్రికల్లో వచ్చిన వార్తలు, రాజకీయ నాయకుల వినతిపత్రాలు తీసుకొని వెళ్తున్నారేతప్ప, ప్రత్యక్షంగా ఈ స్థలాలన్నింటిని చూసి చర్యలు తీసుకొనే విధంగా ప్రవర్తించడం లేదు. మొన్నటి పర్యటనలో బిట్రగుంటలో 30నిమిషాలు గడిపిన జిఎం స్టేషన్ శుభ్రత, పార్కు నిర్వహణ పనితీరుకు బహుమతి ప్రకటించారే తప్ప దుస్థితిలో వున్న లోకోషెడ్‌ను చూడలేదు. కావలిలో కూడా జిఎం ప్రజలతో మాట్లాడను ఇష్టపడక ఛాంబర్ ఆఫ్ కామర్స్ నేతృత్వంలో ప్రజాగ్రహాన్ని చవిచూడ వలసి వచ్చింది. రైల్వే వున్నతాధికారుల పర్యటనలు ఉత్తుత్తి పర్యటనలుగా మిగలకూడదు.

బిట్రగుంట సి. హెచ్.సోలమన్‌రాజు

సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, నెల్లూరు

E.P. No. 79/98 S.Cs. No. 36/97

నీలా చినవెంకయ్య – వాది/డిక్రీహోల్డరు

ఎదిరి

త్రిపురాంతకం షణ్ముగం – ప్రతివాది/JDr

ప్రకటన

ప్రతివాది తాలుకు షెడ్యూలు పై కోర్టు వారి యెదుట 21-2-2001 తేదిన బహిరంగంగా ఉదయం 10.30 నుండి 5.00 గంటల లోగా వేలము వేయబడును.

ఆస్తి షెడ్యూలు

నెల్లూరు జిల్లా రిజిస్ట్రేషన్, నెల్లూరు సబ్ రిజిస్ట్రేషన్, కొత్తూరు గ్రామ పంచాయితీ, నెల్లూరు వార్డు.1, శాంతి నగర్, సర్వే నంబర్లు 1944, 1946 భూమి యందు, ప్లాట్లుగా విభజింపబడి లేఅవుట్ అయ్యి అప్రూవ్ అయినది.

ప్లాన్ దాఖలా ప్లాటు నంబరు 41, షుమారు 40 అంకణాల స్థలము యందులో 3 అంకణముల రేకుల యిల్లు దానికి అమర్చ కృష్ణ కలపులు, ద్వారబంధములు, కరెంటు ఫిట్టింగులు, సరిహద్దులు ఉత్తరం తూర్పు రోడ్డు, దక్షిణము ప్లాటు నంబరు 44, పడమర, ఉత్తరం ప్రతివాది తాలుకు యిల్లు

డిక్రీహోల్డరు వ్యాల్యు రూ.15,000లు

చతుర్వేదుల శ్రీరామమూర్తి

అడ్వకేటు, నెల్లూరు

జక్కా వెంకయ్య ఎందుకిలా అయ్యారు?

మార్కెట్ నాగేశ్వరరావు, నారు కృష్ణయ్యలు చట్టబద్ధంగా వ్యాపారాలు చేసుకొని ఆస్తులు సంపాదించుకొన్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి జక్కా వెంకయ్య సర్టిఫికేటు ఇవ్వడం దారుణం. బైపాసురోడ్డులోని భవన నిర్మాణ కార్మికుల సంఘ కార్యాలయంలో నారు కృష్ణయ్య నిత్యం దర్బార్లు నిర్వహించే విషయం వెంకయ్యగారికి తెలియదా? ఏసి మార్కెట్‌లో 1977 సంవత్సరంలో లారీ వర్కర్లకు, మార్కెట్ నాగేశ్వరరావు తమ్మునికి మధ్య జరిగిన గొడవలో నాగేశ్వరరావు లారీ వర్కర్లను కొట్టడం నిజం కాదా? వారి మీద తిరిగి కేసులు పెట్టించి నారు కృష్ణయ్యను తొడగొట్టి మరీ తగాదాకు పిలవడం గుర్తులేదా? ఈ గొడవ జరిగినప్పుడు సిపిఎం నాయకులు చిట్టేటి రమణారెడ్డి, మౌలాసాహెబ్, షకూర్‌లు సిఐటియు సమావేశంలో నాగేశ్వరరావు రౌడీ అని, అక్రమంగా కోట్లు సంపాదించాడని, తక్షణం పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఆ రోజుల్లో జక్కా వెంకయ్య గారు కళ్లకు ఆపరేషన్ చేయించుకొని వుండినారే కాని, చెవులు బాగానే వుండినాయి. గొప్ప వ్యక్తిత్వం వున్న వెంకయ్య గారు ఎందుకిలా అయిపొయ్యారో అర్థం కావడం లేదు.

నెల్లూరు కె.కళ్యాణ్

దోమల నుంచి రక్షించండి

నెల్లూరు టౌన్‌లో పారిశుధ్య పరిస్థితి నానాటికి దిగజారి పోతున్నది. కొన్ని ప్రాంతాల్లో చెత్త కుండీలు చెత్తతో నిండిపోయి దోమలబెడద తీవ్రంగా వుంది. మరికొన్ని ప్రాంతాల్లో సైడు కాల్వలు మురుగు నీటితో నిండిపోయి రోడ్లపై ప్రవహించి దోమల ఉత్పత్తి కేంద్రాలయ్యాయి. దోమల వల్ల వచ్చే ఫైలేరియా, మలేరియా వ్యాధులతో ప్రజలల్లాడి పోతున్నారు. ప్రజారోగ్యంపై మునిసిపల్ అధికారులకు పట్టకపోతే ఎలా?

నెల్లూరు నాగరాజు

పి.వి.ని తీవ్రంగా శిక్షించాలి

భారతదేశ ప్రధానులలో అత్యంత అవినీతిపరునిగా పేరొందిన పి.వి.నరసింహారావు బాబ్రీ మసీదు కూల్చివేతకు సహకరించి దేశ నాశనానికి కారకుడయ్యాడు. కాంగ్రెస్ పార్టీని కూడా భ్రష్టుపట్టించాడు. పి.వి. అధికారంలో వుండగా అతడి బంధువులు దేశాన్ని దోచుక తిన్నారు. పి.వి. కుమారుల అవినీతికి అంతే లేదు. హర్షద్ మెహతా వద్ద కోటి రూపాయల సూట్‌కేసు తీసుకొంది మొదలు హౌసింగ్ స్కామ్, కిట్స్, హవాలా కుంభకోణాల్లో, జెఎంఎం ముడుపుల కేసులో పి.వి. ప్రమేయముందని బయటపడింది. న్యాయవ్యవస్థలోని లొసుగుల వల్ల కొన్ని కేసుల నుంచి పి.వి. బయటపడొచ్చుకాని, ఇటువంటి అవినీతిపరుడైన ప్రధానిని మళ్లీ చూడబోం.

నెల్లూరు జి.రామయ్య

రైలు ఇంజన్లకు పసుపు రంగు లైట్లు వాడాలి

ఈ మధ్య కాలంలో పొగమంచు ఎక్కువగా వుండడంతో ఉదయం 8 గంటల వరకు సూర్యుడు కనపడడం లేదు. పొగమంచు వల్ల రైళ్లు సమయానికి గమ్యం చేరుకోలేక పోతున్నాయి. రైలు ఇంజన్లకు పసుపు లైట్లు వాడడం వల్ల ఈ సమస్యను అధిగమించవచ్చు. కేవలం పసుపు రంగు మినహా ఏ రంగు లైటు మనకు మంచులో కనపడదు.

గూడూరు సి. హెచ్.సురేష్‌బాబు

50 ఏళ్లక్రితం

3వ పేజీ కొరవ

లకు లభించిన ప్రయోజనం ఇది.

వినదగిన విషయాలు

* రష్యాకు సైనికుల బలం మాత్రమే అపారంగా వున్నదని ప్రపంచం భావిస్తూ వుంటుంది. కాని, ఊరల్ పర్వత శ్రేణికి ఉత్తరాన, సైబీరియా ప్రాంతంలోను - రష్యా బ్రహ్మాండమైన ఆయుధ నిర్మాణ కేంద్రాలను నిర్మించి పని చేస్తున్నది. వీటిలో, మాజీ నాజీ సైనికులు అహోరాత్రులు కష్టపడి కృషి చేస్తున్నారు.*

అదనపు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, ఒంగోలు

S.C. No. 2/98

సింగం నారాయణమ్మ – వాది

Vs.

గుర్రా మాలకొండయ్య – ప్రతివాది

TO: గుర్రా మాలకొండయ్య s/o వెంకయ్య విశ్వనాథరావుపేట, బోగోలు మండలం, ప్రస్తుతం: గేట్‌మేన్, రైల్వేలెవెల్ క్రాసింగ్, వేదాయపాళెం, నెల్లూరు

కోర్టు నోటీసు

పై నంబరు దావాలో దావా సొమ్ము రికవరి కోరుతూ వాది మీపై దావా వేయగా అందులో ప్రతివాదియైన మీరు దావా సమన్లు తీసుకోక నిరాకరించినందున కోర్టువారు పై కేసును మీ ఆక్షేపణల నిమిత్తము 26.2.2001 తేదికి వాయిదా వేసిరి. కావున మీరు ఆక్షేపణలు వున్న యెడల పై కోర్టులో 26.2.2001 ఉదయం 10.30 గంటలకు హాజరై మీ ఆక్షేపణలు మరియు వాదనలు పై కోర్టువారి ఎదుట తెలుపుకోవలసినది. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించబడునని తెలుపడమైనది.

దేవరపల్లి సుబ్బారెడ్డి

వాది తరుపు అడ్వకేటు, ఒంగోలు

నెల్లూరుసంగతులు

4వ పేజీ తొరవ

ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కార మార్గం కనుగొంటానని కలెక్టర్ రైతులకు భరోసా ఇచ్చారు.

జనార్దనరెడ్డి విరాళం 10లక్షలు!

గుజరాత్ భూకంప బాధితులకు మాజీ ముఖ్యమంత్రి, నరసారావుపేట ఎమ్పీ నేదురుమల్లి జనార్దనరెడ్డి తన ఎమ్పీ నిధుల నుంచి 10లక్షల రూపాయల విరాళం ప్రకటించారు. ఇదిగాక ఎఐసిసి సభ్యుని హోదాలో 10వేలు, ఎమ్పీగా ఒక నెల జీతాన్ని కూడా గుజరాత్ భూకంప బాధితులకు ఇస్తానన్నారు. తన సతీమణి రాజ్యలక్ష్మమ్మ కూడా ఎమ్మెల్యేగా 5వేల విరాళం, ఒక నెల జీతం విరాళంగా ఇస్తుందన్నారు. ఈ మొత్తాలను రాజీవ్‌గాంధీ వెల్ఫేర్ అండ్ రిలీఫ్‌ఫండ్ ఖాతాలో జమ చేయనున్నట్లు చెప్పారు. పిసిసి కూడా పెద్ద ఎత్తున సహాయానికి సన్నాహాలు మొదలెట్టిందన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ తరఫున 10లక్షల రూపాయలు విరాళాలు సేకరించి పిసిసికి అందిస్తామన్నారు. యువజన కాంగ్రెస్ నాయకత్వంలో డాక్టర్లు, నర్సులతో కూడిన బృందం భుజ్ ప్రాంతానికి వెళ్తున్నట్లు చెప్పారు. గుజరాత్ ప్రభుత్వం భూకంపం నుంచి ఇంకా తేరుకొన్నట్లు అనిపించడం లేదని, దేశీ, విదేశీయ సహాయాన్ని ప్రజలకు అందించడంలో అక్కడి ప్రభుత్వం విఫలమయ్యిందన్నారు. ఒరిస్సాలో మాదిరి అత్యవసర సమయాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అన్ని పార్టీలతో ఒక కమిటీని ఏర్పాటు చేయాలని జనార్దనరెడ్డి సూచించారు. ఈ వివరాలను 11తేది నెల్లూరులోని తన స్వగృహం స్వర్ణముఖిలో విలేఖరులకు జనార్దనరెడ్డి వివరించారు.

రంగనాయకులపేట రోడ్డుకు 10లక్షలు

అధ్వాన్న స్థితిలో వున్న రంగనాయకులపేట ఆలయానికి వెళ్లి రోడ్డుకు 10లక్షల రూపాయలను తన ఎమ్పీ గ్రాంటు నుంచి కేటాయిస్తానని నెల్లూరు ఎమ్పీ డాక్టర్ వుక్కల రాజేశ్వరమ్మ హామీ ఇచ్చారు. 9తేది పిఎంఆర్ హైస్కూల్‌లో మునిసిపల్ 8వ డివిజన్ కార్యాలయానికి శంకుస్థాపన చేసి ఆమె మాట్లాడారు. పెద్దబజారు - చిన్నబజారు రోడ్డుకు కేటాయించిన 33లక్షల రూపాయల మొత్తానికి గాను ఫిబ్రవరి 14తేదిలోగా పనులు మొదలు పెట్టకపోతే, మరుసటి రోజే ఈ మొత్తాన్ని వేరే పనులకు కేటాయిస్తానన్నారు. రంగడి రథం ఈసారి నేను కేటాయించిన నిధులతో వేసిన రోడ్డుపై నడవాలన్న కోరికను ఎమ్పీ అధికారుల ముందు వెల్లడిచేశారు. నెల్లూరు ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి మాట్లాడుతూ టౌన్‌లో వివిధ అభివృద్ధి పనులకు, పథకాలకు గ్రాంట్లు మంజూరు చేస్తున్న ఎమ్పీకి కృతజ్ఞతలు చెప్పారు. మునిసిపల్ పాలనలో వివిధ పక్షాలు, వ్యక్తుల మధ్య సహకారం, సమన్వయం కొరవడిందని వాఖ్యానించారు. వైస్ ఛేర్మన్ సందాని బాష, కొన్సిలర్లు ఊటుకూరు లక్ష్మయ్య, నాగేశ్వరరావు, ముంగమూరు శ్రీధరకృష్ణారెడ్డి, మాధ్యూస్, శాంతమ్మ, భానుశ్రీ, అనిత, బాలసుధాకర్, రామకృష్ణారెడ్డి, పిఎస్ఆర్‌కె.మూర్తి పెంచల నరసింహం, చంద్రారెడ్డి, చాంద్‌బాషా, అరుణ తదితరులు పాల్గొన్నారు.

కవిత్రయ జయంతులు

వదాన్యులు స్వర్గీయ తిక్కవరపు సుబ్బరామిరెడ్డి గారు ఏర్పరచిన నిధితో ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా జరుగుతున్న భారత తెనుగు సేతలు నన్నయ్య, ఎర్రాప్రగడ, తిక్కన కవిత్రయ జయంతులు 10, 11, 12తేదులలో నెల్లూరు టౌన్‌హాల్‌లో జరిగాయి.

వక్తలు సాహిత్యంలో ఎంత గొప్పవారైనా ఈ సభలకు వచ్చిన జనం మాత్రం పల్చనే. సభలు నిర్వహించే వారికి సాహిత్యాభిమానులకు నిరాశే మిగిల్చింది. దీనికి కారణం సాహిత్యంపై ఈతరం మనుషులకు అభిమానం సన్నగిల్లడమే. ఇందుకు కారణాలు అన్వేషించి, కొంతకు కొంతైనా కృషి సల్పి సాహిత్య సభలు నిండుగా వుండేట్లు చేయడం నిర్వాహకుల ముందున్న కర్తవ్యం.

10తేది జరిగిన సన్నయ్యభట్టు జయంతి సభలో వక్తగా సన్మానగ్రహీత తిరుపతి పద్మావతి యూనివర్సిటీ తెలుగు ఆచార్యులు పి. కుసుమకుమారి విచ్చేశారు. ఈమె మాట్లాడుతూ భారత దేశంలోని మహాభారత కాలంలోని కుటుంబ గాధలే మహాభారతంగా మనకు ప్రసాదించిందని తెల్పారు. సన్నయ వ్రాసిన భారతం సాహిత్యపరంగా ఎంత గొప్పదో ఇతిహాసం, పురాణం, చరిత్ర పరంగానూ అంతే గొప్పదని విన్నవించారు. ఈ భాగాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తే అన్ని కాలాలకు అంటే భూత, వర్తమాన, భవిష్యత్ కాలాలకు కూడా అన్వయిస్తుందని, అప్పటి రాజులకు పరిపాలన ఎలా చేయాలో, వారు ధర్మపథంలో రాజ్యాన్ని, రాజ్యంలోని ప్రజలను ఎలా పరిపాలించాలో; ఒక రాజు తన మంత్రిని అంటే తనకు అన్నిటా బాసటగా నిలిచి పరిపాలన సక్రమంగా వుండేందుకు ఏ విధంగా మెలగాలో క్షుణ్ణంగా తెలియపర్చగల వారినే ఎన్నుకోవాలనే విషయాన్ని కూలంకషంగా తెలియపర్చిఅదే విధానం ఈనాడూ ప్రభుతకు అన్వయిస్తుందని వివరించారు. కుసుమకుమారి తను చెప్పదలచుకొన్నది, సులభశైలిలో, వాక్స్ఫుటంగా అందరికీ అర్థమయ్యే రీతిలో, చక్కటి వాచకంతో తెలిపారు. సభికులను ఆకట్టుకున్నారు

రెండవ రోజు 11తేది జరిగిన సభలో ఎర్రన కవితా వైశిష్ట్యమును గూర్చి నెల్లూరు వేద సంస్కృత కళాశాల ఆచార్యులైన అమృతవాక్కుల శేషకుమార్ ప్రసంగించి, ఆవార్డును స్వీకరించారు. వాకాటి పెంచలరెడ్డి అధ్యక్షించారు.

మూడవ రోజు 12తేది `సమరస సారథి - తిక్కన సోమయాజి' అను శీర్షికపై ఉపన్యసించి ధర్మవరం డిగ్రీ కళాశాల రిడైర్డ్ లెక్చరర్ ఎ.వీరాంజనేయులు గారు చక్కగా ప్రసంగించి సన్మానం పొందారు.


జనంలో ఈషన్మాత్రమైనా సాహిత్యంపై అభిమానం లేకున్నా శ్రమపడి ఈ ఉత్సవాలను జరుపుతున్న పి.వి. రమణారెడ్డి, అగస్త్యరెడ్డి వెంకురెడ్డి, గోసుకొండ వెంకట సుబ్బయ్య, పొన్నాల రామసుబ్బారెడ్డి అభినందనీయులు.

గుజరాత్‌కు మళ్లీ వెళ్తున్న గోమతి స్కూల్

గుజరాత్ భూకంప బాధితులకు వారం రోజుల్లో మరో విడత ఆహార ధాన్యాలను సేకరించి పంపుతున్నామని గోమతి స్కూల్ కరస్పాడెంట్ అరుణ చెప్పారు. స్కూల్ తరఫున గతవారంలో సేకరించిన వస్తువులను బాధితులకు స్వయంగా కలసి ఇచ్చివచ్చిన బృందం తిరిగి నెల్లూరు వచ్చిన సందర్భంగా 13తేది విలేఖరులతో మాట్లాడారు.. తాము ఇప్పటి వరకు ప్రభుత్వ సహాయం అందని మారు మూల ప్రాంతాలైన చార్‌వాలా అమూల్య, సురబ్‌బరి, ఊన్ గ్రామాల్లో తీసుకెళ్లిన సాయం పంచినట్లు చెప్పారు. అక్కడి ప్రజలకు దుస్తులు అవసరం లేదని, తినడానికి ఆహారం ఎంతైనా కావాలన్నారు. ప్రతి గ్రామంలో దుస్తులు కుప్పలు, కుప్పలుగా పడివున్నాయని, బాధితులకు అవసరమైన



గుజరాత్ భూకంప బాధితులకు నెల్లూరు గోమతి స్కూల్ బృందం స్వయంగా ఆహారపదార్థాలను అందిస్తున్న దృశ్యం.



వెంకటగిరిలో నెల్లూరు స్కైల్ దంతవైద్యశాల నిర్వహించిన వైద్యశిబిరంలో రోగిని పరీక్షిస్తున్న డాక్టర్ కిరణ్.

గోధుమపిండి, నూనె, నీళ్లు, పప్పులు, బియ్యం వంటి ఆహార పదార్థాలతో మళ్లీ గోమతి స్కూల్ బృందం గుజరాత్ వెళ్తుందన్నారు. గుజరాత్‌కు వెళ్లి వచ్చిన బృందంలోని సభ్యులు ఎ.రాజు, బి. శివాని, కె.రాజశేఖర్, కె.గణేష్ విలేఖరుల సమావేశంలో పాల్గొన్నారు.

చిత్రసమీక్ష

9వ పేజీ తొరవ

సుందరయ్యను నానా ఇబ్బందుల పాలు చేస్తాడు. అమ్మిరాజు (కోట శ్రీనివాసరావు) కుమార్తెను పెళ్లి చేసుకొంటాడు. అమ్మిరాజు నిలువెత్తు స్వార్థానికి, దుర్మార్గానికి ప్రతిరూపం. తన కూతురు సుందరయ్య కుటుంబంలో కోడలుగా అడుగుపెట్టిన తర్వాత, సుందరయ్య మీద వున్న పాత కక్షలు సాధించేందుకు అమ్మిరాజు తన కుటిలత్వాన్ని, క్రూరత్వాన్ని ప్రదర్శిస్తాడు. ప్రధాన విలన్‌గా తయారవుతాడు. అమ్మిరాజు తమ్ముడు (పొన్నాంబళం) మరో విలన్‌గా అన్న అడుగుజాడలను అనుసరిస్తాడు.

ఎత్తులు, పైఎత్తులు వేసి తన అన్న తమ్ముళ్ల మనస్తత్వాలను మారుస్తాడు. తన కుటుంబంలోకి చీడ పురుగుల్లా ప్రవేశించిన దుష్టులు అమ్మిరాజు, అతని తమ్ముడికి కాయశుద్ధి జరిపి బుద్ధి నేర్పుతాడు సుందరయ్య.

కథలో కొత్తదనముంది. కథనం సాఫీగా చురుగ్గా సాగుతుంది. చిత్రం మొదటి భాగం కాస్త నీరసంగా సాగినా రెండవ భాగం పట్టుగా పరుగు పుంజుకుంటుంది. దర్శకుని ఊహా శక్తి చిత్రమంతా కనిపిస్తుంది. మాటలు సందర్భానుసారంగా కుదిరాయి.

దీప్తి తన పాత్రను సమర్థవంతంగా పోషించింది. ఉత్తమ ఇల్లాలు లక్షణాలు, వేష భాషల్లో గోచరించాయి. కోట శ్రీనివాసరావు, పొన్నాంబళం విలన్లుగా మామూలు ధోరణిలో వున్నారు. మిగతా నటినటులంతా చిత్రం విజయానికి తోడ్పడ్డారు. అందరూ చూడతగ్గ చిత్రమిది. ముఖ్యంగా సుందరయ్యను చూడాలి. ఆయన్ను చూచిన తర్వాత మంచివారంతా ఆపదల్లో వుండి సహాయం అందుకోవాలనుకున్న వారంతా "మా ఆయన సుందరయ్య" అని అనక తప్పదు.

బదలీలు

4వ పేజీ తొరవ

ముస్సునూరివారిపాళెంకు పంపారు. దొరవారి సత్రం, బాలాయపల్లిల నుంచి సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, సురేష్ కుమార్‌లను పదవ తరగతిలేని నెల్లూరు నవలాకుల తోట, ముసునూరివారిపాళెంలకు మార్చారు. సూళ్లూరుపేటలో పనిచేస్తున్న దేవ ప్రసాద్‌ను టిపిగూడూరుకు మార్చారు. కాని ఈ స్కూల్‌లో టీచర్ పోస్టులు ఖాళీ లేవు. గుండెమడకల స్కూల్‌లో పనిచేసే స్వరాజ్యలక్ష్మిని పెన్నలేని ముసునూరివారిపాళెంకు మార్చి డిఇఓనే విద్యా వ్యవస్థలో గందరగోళ వాతావరణం సృష్టించారు. రేషనలైజేషన్ అయ్యాక ఖాళీ వుందని గుర్తెచ్చి వింజమూరు మండలం ఎ.కిస్తిపురం నుంచి నెల్లూరు చంద్రబాబు నాయుడు నగర్‌కు ఆయన తాజాగా చేసిన బదలీ నెల్లూరు ఎంఇఓను చెప్పుతో కొట్టించింది. కొన్ని డిప్యూటేషన్లు తాను సర్వేపల్లి ఎమ్మెల్యే చంద్రమోహన్‌రెడ్డి కోరిక మీద వేసినట్లు డిఇఓ చెబుతున్నారు. ఏ విధంగానైనా విద్యా వ్యవస్థలో పలు గందరగోళాలకు డిఇఓనే కారకుడవడం బాధాకరం. ఇటువంటి అధికారిపై చర్యలకు జిల్లా వున్నతాధికార్లు మీనమేషాలు లెక్కించడం ఘోరం.

సినిమా

9వ పేజీ తొరవ

డబ్బు చేతిలో వుందికదాని హాయిగా కూర్చుంటే దాని వెనుక నక్సెస్ రావడం జరగదు. కానీ నక్సెస్‌ను ఎప్పుడూ డబ్బు ఫాలో అవుతుంది. కాబట్టి మనం నక్సెస్ కోసం కృషి చేస్తే డబ్బు ఆటోమేటిగ్గా వస్తుందంటున్నాడు.

Registered : RN 1156 / 57

మంచి హేచరీ

2వ పేజీ కొరవ

పోయింది. అంత పెట్టుబడి పెట్టలేక కొందరు, పెట్టగల్గిన గిట్టుబాటు కాదనే అభిప్రాయంతో మరికొందరు అక్వేమియా బదలు కృత్రిమ ఆహార పదార్థాలు వాడుతున్నారు. వీటి వల్ల హేచరీ ట్యాంకులు కలుషితం అవుతాయి. దానివల్ల పిల్లలకు బాక్టీరియా ఇన్‌ఫెక్షన్ వస్తుంది. దాని నివారించడానికి యాంటి బయోటిక్ మందులు వాడాల్సి వస్తుంది. వీటన్నిటి వల్ల పిల్లలు పిఎల్ దశ వరకు బ్రతికినా, చెరువు వాతావరణం, రవాణా ఒత్తిడి తట్టుకోగల్గిట్లు వుండవు. వాటిని కొన్న రైతులు నష్ట పోవడం ఖాయం. రొయ్య పిల్ల ఆరోగ్యంగా వుందా లేక బలహీనంగా ఈసురోమంటున్నదా అనే తేడా గమనించగల్గే అనుభవం అధిక భాగం రైతులకు లేదు. హేచరీ యాజమాన్యాలు దీన్ని అవకాశంగా వాడుకుంటున్నారు.

ఇంకా పెద్ద మోసం - విదేశాల నుంచి దిగుమతి చేసుకున్న రొయ్య పిల్లలు తమ హేచరీలో ఉత్పత్తి అయినవిగా చెప్పి అమ్మడం. థాయిలాండ్ వంటి దేశాలలో హేచరీలు విస్తారంగా వున్నాయి. వారు అనుసరించే పద్ధతుల వల్ల వుత్పత్తి ఖర్చు తక్కువ. దానితో వారి నుంచి చాలా తక్కువ ధరకు కొని, కలకత్తాకు విమానాలలో తెప్పించి అమ్మడం కొందరికి వృత్తిగా మారింది. ఇంత దూరం ప్రయాణం చేసివచ్చిన ఈ పిల్లలు చచ్చుబడి వుంటున్నాయి. రోగగ్రస్తంగా కన్పిస్తున్నాయి. గతంలో టైగర్ సీడ్ విషయంలోను కొందరు ఇదే పని చేశారు. వైట్ స్పాట్ వైరస్ వంటి వాటి పుణ్యమే. మంచి నీటి రొయ్యలకు ఇప్పటిలో వైరస్ ప్రమాదం లేకున్నా, బాక్టీరియా వంటి వ్యాధులు దిగుమతి అయ్యే అవకాశాలు ఎక్కువ. అది మొత్తం రొయ్యల పెంపకం పరిశ్రమనే సంక్షుభితం చేస్తుంది.

ఇంకొందరు గోదావరి జిల్లాల నుంచి, బెంగాల్ నుంచి మంచినీటి కాలువలు, రిజర్వాయర్లు, నదులలో దొరికే రొయ్య పిల్లలు పట్టుకుని వచ్చి, హేచరీ పిల్లలని మోసం చేసి అమ్ముతున్నారు. చిన్న వయస్సులో అన్ని రకాల పిల్లలు చూడడానికి ఒకే రకంగా వుంటాయి. అది పెంపకానికి పనికి వచ్చేదా, కాదా అన్న తేడా గమనించడం అనుభవం కల్గిన టెక్నీషియన్లకూ సాధ్యం కాదు. ఒకటి, రెండు నెలలు గడిస్తే కాని వాటి అసలు రంగు బయటపడదు. అప్పుడు తెల్సుకుని కూడా చేయగల్గింది ఏదీ వుండదు.

ఇట్లా చెప్పుకుంటూ పోతే రొయ్యల రైతు బలహీనతను సొమ్ము చేసుకోవడానికి హేచరీ యాజమాన్యాలు అనుసరిస్తున్న మార్గాలు బోలెడన్ని కన్పిస్తాయి. రొయ్యల పెంపకం గురించి కొంచెం కూడా అవగాహన లేని రైతుల అమాయకత్వం, లీజుకు తీసుకున్న భూములలో త్వర త్వరగా సాగు ప్రారంభించకుంటే ఒక సంవత్సరం నష్ట పోతామన్న ఆత్రుత, తక్కువ ధరకు ఇస్తున్నారన్న భ్రమలో బ్రోకర్ల మాయమాటలకు లొంగిపోవడం వంటి కారణాలే ఈ మోసాలకు దారి తీస్తున్నాయి.

నెల్లూరు జిల్లా రొయ్యల రైతుల సంఘం తరపున, దాని అధ్యక్షుడు మువ్వారు రాధాకృష్ణారెడ్డి ఈ మోసాలను అతిక్రమించడానికి తనకు తోచిన ప్రయత్నాలు చేస్తున్నారు. పత్రికలలో ప్రకటనలు చేసి రైతులకు పారా హుషార్ పలకడమే కాకుండా, హేచరీ యజమానులను పిల్చించి, హెచ్చరికలు కూడా చేస్తున్నాడు. సాధ్యమైనంత వరకు రైతులకు అన్యాయం జరగకుండా చూడడానికి ఒక కమిటీని ఏర్పర్చి, సీడ్ తక్కువ ఇచ్చినా లేక నాణ్యత లేని సీడ్ ఇచ్చినా రైతుకు నష్ట పరిహారం కట్టించడానికి ప్రయత్నం చేస్తున్నాడు. రాష్ట్రంలో మరే జిల్లాలోను రైతు సంఘాలు ఇంత మాత్రం చురుకుగా పనిచేయడం లేదనడం నిజం.

అయితే రైతులలో జాగ్రత్త అనేది రాకుంటే ఇటువంటి సంఘాలు, వాటి ప్రయత్నాలు పూర్తి ఫలితం ఇవ్వలేవు. రొయ్య పిల్ల మంచిదా లేక చెడుదా, నాణ్యమైనదా లేక నాసిరకమా అని తెల్సుకొనే పరిజ్ఞానం తమలో వచ్చేంత వరకు రైతులు హేచరీల ఎంపికలోనే మెళకువ పాటించడం ఈ సమస్యలు చాలా వరకు తగ్గిస్తుంది. నిలకడగా, నిజాయితీగా, శాస్త్రీయపరంగా పిల్లల వుత్పత్తి చేసే హేచరీలు ఏవో గుర్తించి వాటి నుంచి మాత్రమే కొనుగోలు జరపడం చాలా అవసరం. రాత్రికి రాత్రి రేకుల షెడ్లు కట్టి, తెల్లారేసరికి పిల్లలు రెడీ అని పత్రికలలో ప్రకటనలు చేసే వారి పట్ల అప్రమత్తంగా వుండడం మంచిది. హేచరీ అంటే ఎందో తెలియని వారు, ఆ రంగంలో కనీస అనుభవం లేని వారు ఏదో వీధి కొల్లబోతుంటే పంచలు ఎగబట్టుకుని పరుగెత్తినట్లు హేచరీలు కట్టేస్తున్నారు. హేచరీలకు వాడే నీళ్లు చాలా పరిశుభ్రంగా వుండాలి; స్వచ్ఛంగానూ వుండాలి. కానీ నీళ్ల పరీక్ష చేసే ఓపిక కూడా వుండడం లేదు వారిలో. నిర్మాణం పూర్తి అయిన తర్వాత నాలుక కరుచుకొని ట్యాంకర్లతో నీళ్లు తోడుతున్నారు. నీళ్లలోనే నాణ్యత లేకుంటే ఇక వారు వుత్పత్తి చేసే పిల్లల్లో నాణ్యత ఎట్లా వుంటుంది?

ఏ హేచరీ నుంచి కొనాలి అనే నిర్ణయంలో రైతులు విచక్షణతో వ్యవహరిస్తే తప్ప ఇటువంటి మోసాలు, దోపిడీల నుంచి వారినెవరు రక్షించలేరు.*

క్యూబా

2వ పేజీ కొరవ

క్యూబా దేశ ప్రభుత్వం డాలర్ల కొరత ఎదుర్కొంటున్నది. అందువల్ల వీలైనంత ఎక్కువ ధరలు పెంచామని వారు చెప్పారు.

మహాసభ నగరంలోని కారల్ మార్క్స్ భవనంలో జరిగింది. 5000 మందికి కూర్చొనే వసతి వున్న విశాలమైన ఆడిటోరియం ఇది. 118 దేశాల నుంచి 4264 మంది కామ్రేడ్లు వచ్చారు ఈ సదస్సుకు. ప్రపంచ ప్రజల సంఘీభావ సంఘ అధ్యక్షుడు సెగియో కొరియారి హెర్నాండెజ్ సదస్సు ప్రారంభించారు. క్యూబా విప్లవానికి ప్రపంచ ప్రజలు ఎట్లా సహాయపడుతున్నదీ వివరించారాయన. క్యూబా ప్రజలకు ఆహారం, మందులు అందకుండా చేసి బాధిస్తున్న అమెరికా ప్రభుత్వ క్రూర ప్రవర్తనను ఎండ కడుతూ మాట్లాడాడు - క్యూబా సంఘీభావ ఉపాధ్యక్షుడు రిచర్డో అలార్కన్ క్యూబన్, క్యూబా ప్రజలు అమెరికాతో జరుపుతున్న పోరాటానికి తమ మద్దతు వుంటుందని ప్రకటిస్తూ చాలా మంది విదేశీ ప్రతినిధులు గంభీరంగా ప్రసంగాలు చేశారు.

నాకు మూడవ రోజు మాట్లాడే అవకాశం లభించింది. భారత దేశం శాంతి సంఘం తరపున మాట్లాడాను నేను. నెహ్రూ హయాంలో భారతదేశంలో పరిశ్రమలు అభివృద్ధికి అమెరికా కల్పించిన అడ్డంకులు, ఆనాటి సోవియట్ రష్యా అందించిన సహకారం వివరించాను. సోవియట్ నిపుణులు కట్టిన స్టీల్ ప్లాంట్లు, మందులు ఫ్యాక్టరీలు ఇప్పటికి ఎంత బాగా పనిచేస్తున్నది చెప్పాను.

ఈ మధ్య అమెరికా అధ్యక్షుడు క్లింటన్ హైదరాబాద్ నగర పర్యటనకు వస్తే మన రాష్ట్ర ప్రభుత్వం కోట్లు ఖర్చు పెట్టి నగరాన్ని అలంకరించిన తీరు; ప్రపంచ బ్యాంక్ అప్పుల వల్ల తలెత్తుతున్న సమస్యలు, వారు విధిస్తున్న ఆంక్షల వల్ల పెరుగుతున్న ధరలు, ప్రపంచీకరణ వల్ల స్వదేశీ పరిశ్రమలు మూతపడడం, బడా పెట్టుబడి దేశాలు బడుగు దేశాలపై జరుపుతున్న ఆర్థిక దురాక్రమణలు వంటి విషయాలు ప్రస్తావిస్తూ క్లుప్తంగా ప్రసంగించాను నేను. అమెరికా దేశస్థులు తయారు చేసిన వస్తువులు కొనడం మానివేయమని ప్రపంచ ప్రజలను ఒప్పించడం ద్వారా అమెరికా దుర్మార్గాలు నివారించవచ్చునని సలహా ఇచ్చాను. మాట్లాడింది పది నిముషాల సేపు మాత్రమే అయినా, నా జీవితంలో మరపురాని ఘడియలవి.

చివరి రోజు క్యూబా అధ్యక్షుడు ఫెడల్ క్యాస్ట్రో దాదాపు ఐదు గంటల సేపు సుదీర్ఘంగా ఉపన్యాసం చేశారు. రాత్రి పన్నెండు గంటల వరకు సాగింది ఆయన ప్రసంగం. అమెరికాలో ఇటీవల జరిగిన ఎన్నికలను పేళన చేశారాయన. అమెరికా ఇంకెన్ని ఆంక్షలు విధించినా క్యూబా దేశం, క్యూబా ప్రజలు సోషలిస్ట్ మార్గం వీడడం జరగదని ప్రకటించారు.

అయితే, క్యాస్ట్రోను వ్యక్తిగతంగా కల్సే అవకాశం నాకు లభించలేదు. సెక్యూరిటీ పరిమితుల వల్ల ఆయన్ను వేదిక పై నుంచి మాత్రమే చూడగలిగాను.

క్యూబా నగరాలలో రోడ్లు చాలా విశాలంగా, శుభ్రంగా వున్నాయి. ట్రాఫిక్ ఎంతో క్రమశిక్షణగా నడుస్తున్నది. వీధులలో తిరిగే ప్రజలు ఆరోగ్యంగా, మంచి దుస్తులలో కన్పడ్డారు. ఎక్కడా గుడిశెలు లేవు, అడుక్క తినేవారు లేరు. ఈ దేశంలో ప్రజలందరికీ వైద్యం వుచితం. మానసిక వ్యాధులు, శారీరక రుగ్మతలు వుండేవారిని జీవితాంతం ప్రభుత్వమే పోషిస్తుందట. పర్యావరణం పరిశుభ్రంగా వుంది. ప్రజలకు కావల్సిన ఆహారం చాలా చవక ధరలలో దొరికే టట్లు చేస్తుంది ప్రభుత్వం. క్యూబా ప్రజలలో దేశ భక్తి చాలా ఎక్కువ. ప్రజల మధ్య ఆర్థిక వత్యాసాలు లేవు.

ఈ దేశంలో ప్రధాన వ్యాపకం వ్యవసాయం. చెరకు ఎక్కువగా సాగు చేస్తున్నారు. ఇక్కడ తయారయ్యే హవాన సిగార్స్ ప్రపంచ ప్రఖ్యాతి పొందాయి. కాఫీ పొడర్ కూడా ఎగుమతి చేస్తున్నారు వీరు.

నేతలే దేశ రహస్యాలను అమ్మితే పట్టించుకోరా?

దేశభద్రత, రహస్యాలన్నీ బహిరంగంగా వుంచుతామని, యేవిధమైన తన -మన భేదం లేకుండా సరుచుకుంటామని ప్రజల చేత ఎన్నుకున్న ప్రజాప్రతినిధులు చట్ట సభలలో ప్రమాణ స్వీకారం చేస్తుంటారు. దీనిని మనం ప్రత్యక్షంగా టీవీలో చూస్తున్నాం. ప్రజలు మాత్రం ఆపగింజంతైనా పొల్లుపోకుండా ఈ సూచనలను పాటిస్తూ దేశభక్తిని చాటుకుంటుంటే, అలాగే ప్రాణాలకు తెగించి రక్షక భటులు ఆ సంస్థలను కాపాడుతుంటే, మనల్ని, దేశాన్ని సక్రమంగా పరిపాలించమని మనం ఎన్నుకున్న ప్రజాప్రతినిధులు ఆ విధంగా నడుచుకుంటున్నారా అన్నదే ప్రశ్న?

అట్లా కాకుండా దేశ రహస్యాలను బట్టబయలు చేసి సొమ్ము చేసుకుంటున్న ప్రజాప్రతినిధులెవరైనా వుంటే వారిని బయటకు లాగి నిలదీసి నీవు దేశద్రోహం చేశావు; దేశ ద్రోహానికి ఈ భూ ప్రపంచం మీద యేమి శిక్షో తెలుసా? అది మరణ శిక్ష అని చెప్పగల మిగతా ప్రజాప్రతినిధులలో ఒక్కరైనా వున్నారా?.ఉండకపోగా ఆ దేశద్రోహం చేసినవారి నాయకత్వంలో తగుదునమ్మా అంటూ ఆ 'నాయకుడి' చేతిలో కీలు బొమ్మల్లాగ ప్రవర్తించడం కూడా దేశ ద్రోహం క్రిందకు వచ్చి తాము కూడా శిక్షార్హులే అన్న సంగతి తెలియదా? రాజకీయంగా తమ మధ్య ఎన్ని విభేదాలున్నా వాటి మలినాన్ని 'దేశరక్షణ' అనే అత్యుత్తమ లక్షణానికి అంటకుండా నడచుకొన్న నాయకులే ఇప్పటి వరకు మనకు తారసపడ్డారు. అందుకు వారికి మనం చేతులెత్తి నమస్కరించాలి; అలాంటి వారు మనకు దొరికినందుకు దేశ ప్రజలూ ధన్యులే!

ఈ ఉపోద్ఘాతమంతా ఢాయ వలసిన ఖర్మ ఎందుకు యేర్పడిందంటే ఈ నెల 10తేది ఒక పత్రికలో ఒక వార్త వచ్చింది; రాష్ట్ర వనరుల గూర్చిన, వివరాలను సేకరించమని ఒక అమెరికా ప్రైవేట్ వ్యవస్థకు ఉపరితలం నుండి ఉపగ్రహం ద్వారా చిత్రాలు తీసియివ్వమని మన రాష్ట్ర ప్రభుత్వం కోరింది. అమెరికాకు చెందిన ఈ ఉపగ్రహం తీసే ఫోటోలలో మన రాష్ట్రానికి సంబంధించిన అటవీ, ఖనిజ, జల సంపదలతో పాటు, రక్షణ రంగానికి చెందిన రహస్యాలు కూడా ఉంటాయి. ఉపగ్రహ ఛాయా చిత్రణలో ప్రక్కనున్న మనకు గాని, ప్రభుత్వంలో వున్న కీలకమైన ఉద్యోగస్తులకుగాని, తెలియని ఎన్నో విషయాలను ఈ ఉపగ్రహం ద్వారా తెలుసుకొనే అవకాశం అమెరికాకు కలిగింది. ప్రపంచమంతా తమ చెప్పుచేతలలో పెట్టుకోవాలనే దురాశతో వున్న అమెరికాకు ఇది అయాచిత వరం. ఘనత వహించిన మన ముఖ్యమంత్రి, దేశ రహస్యాలను హాయి దోనికి అందించాడన్నమాట. ప్రపంచం పుట్టుక నుంచి ప్రతి దేశం పలవిని చేయటం వీరమని అలాంటి నేరాల పట్టిలో దేశ రహస్యాలను అన్యాక్రాంతం చేస్తే ఆ నేరాన్ని మొట్ట మొదటిదిగా, అతి పెద్దదిగా నిలబెట్టి దానిని 'దేశద్రోహం' అన్నారు. దానికి శిక్ష కూడా పెద్దదే. అది మరణశిక్ష. ఆ నేరాన్ని ఇప్పుడు చేసినవారు ఎవరో కాదు. మన రాష్ట్ర అత్యున్నత పాలకుడైన ముఖ్యమంత్రి - చంద్రబాబు నాయుడు. మీ ఆలోచనను ఆచరణలో పెట్టండుకు చేయూతనిచ్చి తమ వంతు సహాయాన్నందించిన ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు అధికార, అనధికార గణం తెలిసి చేసినా, తెలియక చేసినా, ఆశలతో అలమటిస్తూ చేసినా; డబ్బుకు దాసోహమని చేసినా అది నేరమే. చిన్న పిక్‌పాకెట్ చేస్తే నెలలు, చిల్లర దొంగతనం చేస్తే సంవత్సరం, బందిపోటు స్థాయి నేరాలకు సంవత్సరాలు, అత్యాచారాలకు అంతకు పైస్థాయి వాటికి యావజ్జీవ కారాగారం ఇలా శిక్షిస్తూ వుంది మన న్యాయ వ్యవస్థ. నేరాలు ఎవరికి వారు న్యాయస్థానాలలో వేసినా లేక పత్రికలలో వచ్చినా వాటినే పరిగణనకు తీసుకొని విచారిస్తోంది దేశంలోని అత్యుత్తమ న్యాయస్థానం - అదే సుప్రీంకోర్టు. అందులోని న్యాయమూర్తులు. ఇదే విధంగా ఎక్కడో చిన్న విషయం జరిగినా పౌరహక్కులకు భంగం కలిగిందని తలచి విచారణ చేసి నిర్ధారణ చేసే పౌరహక్కుల సంఘాలూ ఇంతటి నేరాన్ని చేసిన వారిని ఉపేక్ష చేయకుండా విచారించి తగు శిక్షపడేట్లు చేయడం వారి విద్యుక్త ధర్మం. అన్నిటి కంటే ముఖ్యంగా తమకేమీ పట్టనట్లు చేతులు ముడుచుకొని కూర్చొనక ప్రజలందరూ ఇలాంటి వారిని తమ చేతనున్న 'ఆయుధం'తో శిక్షించడం తెలియక పోవడం కూడా నేరమే. ప్రజల కోసం పాటుపడ్డ మహాత్ములు ఏసుక్రీస్తు, గాంధీ, సోక్రటీసు తదితరులను తుదముట్టించడం తెలిసిన జనం, ద్రోహులను శిక్షిస్తుందంటే నమ్మలేము.

ఇదీ

దేశతులువలువలను విప్పిన ఈనాటి దుశ్శాసనుడి దురాగతాన్నుండి కాపాడను అపర శ్రీకృష్ణుడు ఎక్కడో పుట్టివుంటాడు! దర్శన భాగ్యమెప్పుడో - దుష్ట శిక్షణెప్పుడో, యే రూపంలో వుంటుందో కాలమే నిర్ణయిస్తుంది.

ఈలాంటి దుశ్శాసనులకు సరైన శిక్షపడ్డప్పుడే దేశభక్తులకు మనఃశాంతి.

-తూపిలి వనమాలి

జిల్లావార్తలు

5వ పేజీ కొరవ

ఛైర్మన్ పాశం సునీల్ కుమార్‌ను పట్టణాధ్యక్షునిగా చేయమని పట్టుపట్టారు. ఇటీవలే తన అభ్యర్థిగా మునిసిపల్ కో ఆప్షన్ ఎన్నికల్లో ఓడిపోయిన కిరణ్ కుమార్‌కు ఏదో ఒక పదవి కట్టబెట్టాలనుకున్న ఎమ్మెల్యే ఈ విషయంలో కార్యకర్తలను నానా రకాలుగా బుజ్జగించారు. ఎన్నికలు లేకుండా రాజీ సూత్రం ప్రతిపాదించి కిరణ్‌కుమార్‌ను అధ్యక్షుని చేసి, సునీల్‌కుమార్‌ను కార్యదర్శిని చేశారు. కిరణ్‌కుమార్ అధ్యక్షుడైనా ఆయన మాట వినే కార్యకర్తలు ప్రస్తుతం లేరు.

Edited, Printed and Published by N. Dolendra Prasad at Zaminryot Press, Ph: 0861-327354, Offset Printing at Zaminryot Press, Nellore.